# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 23, మే 2025 16 పేజీలు


"గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త





# లేఖలు రాసి చేతులు దులుపుకోవడం కాదు

2 లో..

ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో చూడండి

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్‌గా కరీంనగర్ రైల్వేస్టేషన్ ప్రారంభం

## అందుకో అంజన్నా

# మంగళహారతులు



- కొండగట్టులో వైభవంగా హనుమాన్ జయంతి
- అర్ధరాత్రి ఆలయంలో పోటెత్తిన దీక్ష స్వాములు
- అంజన్న సన్నిధిలో మాల విరమణ చేసిన దీక్షాపరులు
- జై హనుమాన్ స్మరణతో మారుమోగిన కొండగట్టు
- హాజరైన ప్రభుత్వ విప్ ఆది, ఎమ్మెల్యే మేడిపల్లి

2లో..




























# అందుకో అంజన్నా.. మంగళహారతులు...

**కొండగట్టులో వైభవంగా హనుమాన్ జయంతి**

**అర్ధరాత్రి ఆలయంలో పోటెత్తిన దీక్ష స్వాములు**

**అంజన్న సన్నిధిలో మాల విరమణ చేసిన దీక్షాపరులు**

**వర్షాన్ని లెక్కచేయకుండా దర్శించుకున్న వేలాది భక్తులు**

**జై హనుమాన్ స్మరణతో మారుమోగిన కొండగట్టు**

**హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మల్యాల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన జగిత్యాల జిల్లాలోని మల్యాల మండలం కొండగట్టు లో ఎత్తైన కొండల పైన వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభ్నవగా జరిగాయి, శ్రీ స్వామి వారి దర్శనానికి బుధవారం రాత్రి నుండి గురువారం వరకు సుమారు లక్ష మందికి పైగానే భక్తులు దర్శించుకున్నట్లు అంచనా, రాత్రి నుండి తెల్లవారుజాము వరకు కొండపైన భక్తుల కిటకిటతో కొండగట్టు పోటెత్తింది, అనేకమంది దీక్షా స్వాములు భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకుని తమను చల్లంగా చూడాలని మొక్కుకున్నారు, వేల సంఖ్యలో అర్ధరాత్రి గుంపులు గుంపులుగా ఆలయానికి భక్తులు పోటెత్తడంతో పాటు జైశ్రీరామ్ జై హనుమాన్ నామస్మరణతో దద్దరిల్లింది,, దీంతో ఆలయ పరిసరాలన్నీ అంజన్న స్మరణతో భక్తి పరవశం అయ్యాయి, ఈ సందర్భంగా దీక్షలు చేపట్టిన స్వాములు ఇరుముడులతో వచ్చి మాల విరమణ కేంద్రంలో దీక్షలను విరమించారు, స్వామి వారి జయంతి సందర్భంగా గురువారం ఉదయం 3 గంటల నుండి ఆలయంలో అర్చకులు మూలవిరాట్ కి భద్రాచలం శ్రీ రాములవారి ఆలయం నుండి వచ్చిన శేష వస్త్రాలను అలంకరించి , అంజన్నకు ప్రత్యేక పూజలతో పాటు, సహస్ర నాగవల్లి అర్చన, తులసి అర్చన, మహా పూర్ణాహుతి, ఉత్సవ మూర్తులకు ఊయల సేవ, పంచామృత అభిషేకాలను నిర్వహించారు, అంతేకాకుండా యాగశాలలో ప్రతిష్టించిన ఉత్సవమూర్తులకు వేద పండితులు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు జరిపారు, సాయంత్రం ఆలయంలో కుంకుమార్చన సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు, కాగా, నిన్నటి వరకు భగభగమనే ఎండల నుండి ఒకసారి వాతావరణ మార్పులతో వర్షంతో చల్లబడగా, జయంతికి వచ్చిన భక్తులు వర్షంలోనే కొండగట్టుకు చేరుకున్నారు, కాగా వర్షం ఈదురుగాల వల్ల ఆలయంలో బురదమయం కాగా భక్తులకు ఇబ్బంది కలిగింది, అయినప్పటికీ హనుమాన్ జయంతికి శ్రీ స్వామివారిని దర్శించుకునేందుకు వరంగల్, కరీంనగర్, మెదక్, ఉమ్మడి జిల్లాల ప్రాంతాల నుండి దీక్షా స్వాముల తో పాటు సాధారణ భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, అర్ధరాత్రి దాటేంతవరకు కొండగట్టులోనే కలెక్టర్ కాగా జయంతి కి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పలు శాఖల అధికారులకు ఆదేశించారు, ఆయన కొండగట్టులో జయంతి ఏర్పాట్లను బుధవారం అర్ధరాత్రి దాట్నేతవరకు స్వయంగా పరిశీలించారు, కోనేరులో ప్రతి మూడు గంటలకు ఒకసారి నీటిని శుభ్రపరచాలని, తాగునీరు ఇబ్బందు రాకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు ఎప్పటికప్పు డు పర్యవేక్షి ంచి, భద్రతాపరమైన పటిష్టమైన బందబస్తు చేపట్టాలని, క్యూ లైన్ లో భక్తులను ఎప్పటికప్పుడు సాదాసీదాగా పంపించేందుకు చర్యలు తీసుకో వాలని, భక్తులకు ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం కల్పించేం దుకు గాను వివిధ విభాగాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు, ఆయనతోపాటు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆర్డిఓ మధుసూదన్ కూడా కొండగట్టులోనే అర్ధరాత్రి దాటేంత వరకు ఏర్పాట్లను పరిశీలించారు, స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అంజన్న జయంతికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వేరువేరుగా వచ్చి శ్రీ స్వామి వారిని దర్శించుకు న్నారు, ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు, వీరి వెంట ఆలయ ఈవో శ్రీకాంత్ రావు డిఎస్పి రఘు చందర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## కొండగట్టు దృశ్యమాలిక



















# లేఖలు రాసి దులుపుకోవడం కాదు....

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** "గతంలో బీఆర్ఎస్ సహా కొంతమంది నాయకులు ప్రతిదానికి లేఖలు రాసి చేతులు దులుపుకున్నరు. ఇప్పుడు ఇంత అభివృద్ధి జరుగుతుంటే ఇదంతా మావల్లే జరిగిందని వాళ్లు ప్రచారం చేసుకుంటున్నరనీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఎవరి హయాంలో రైల్వే స్టేషన్లు అభివృద్ధి చెందాయో కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణే నిదర్శనమన్నారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వేస్టేషన్ ను సైతం అమ్రుత్ భారత్ పథకంలో చేర్చి ఆధునీకరిస్తామన్నారు. కరీంనగర్ నుండి హసన్ పర్తి వరకు 61 కి.మీల నూతన రైల్వే లేన్ నిర్మాణంపై సర్వే పూర్తి చేసి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు చేశామన్నారు. ఈ నూతన లేన్ నిర్మాణానికి రూ.1480 కోట్ల వ్యయం అవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారని, దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడపాలని తనతోపాటు పొన్నం ప్రభాకర్ సైతం లేఖలు రాశారని అన్నారు. అయితే రద్దీ,సాంకేతిక కారణాల రీత్యా అది సాధ్యపడలేదన్నారు. వారానికి రెండుసార్లు నడుస్తున్న ఈ రైలును వారానికి 4సార్లు నడిచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గురువారం దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి నరేంద్రమోదీ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంజయ్ తోపాటు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య, అంజిరెడ్డి, రైల్వే శాఖ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా "అమృత్ భారత్" పథకం కింద రైల్వే స్టేషన్లు ఆధునీకరించారు. దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల వ్యయంతో 1350 రైల్వే స్టేషన్లను "అమృత్ భారత్" పథకం కింద ఆధునీకరిస్తున్నమనీ చెప్పారు. వాటిలో రూ.2 వేల కోట్ల వ్యయంతో ఆధునీకరించిన 103 రైల్వే స్టేషన్లను, ప్రధాని మోదీ చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభించుకోవడం సంతోషమన్నారు. గతంలో, ఇప్పుడు రైల్వే స్టేషన్ ఎట్లా ఉందో తెలుసన్నారు. బీఆర్ఎస్ పాలనలో లేఖలకే పరిమితమయ్యారే తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇయాళ కరీంనగర్ రైల్వే స్టేషన్ లో సదుపాయాలను చూసి సెల్ఫీలు తీసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితేనే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడతుందన్నారు. ఈ మూడు రంగాల అభివృద్ధి తరువాతే అమెరికా అగ్రరాజ్యమైందన్నారు. మోదీ పాలనలో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చారనీ తెలిపారు. గత 11 ఏళ్లలో తెలంగాణలో 20కి పైగా ప్రాజెక్టులు... 2,298 కిలోమీటర్ల మేర పనులు చేపట్టినమని అన్నారు. ఒక్క తెలంగాణలోనే 42 వేల 119 కోట్ల రూపాయల విలువైన రైల్వే పనులు ప్రస్తుతం వివిధ దశల్లో కొనసాగుతున్నాయనీ తెలిపారు. ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే బడ్జెట్ లో తెలంగాణ రైల్వే ప్రాజెక్లులకు 5 వేల 337 వేల కోట్ల రూపాయలు కేటాయించినమని అన్నారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ గతానికి, ఇప్పటికీ ఉన్న తేడా చూడండి, రూ.27 కోట్లకుపై వెచ్చించి ఆధునీకరణ పనులు పూర్తి చేసినంక స్టేషన్ రూపురేఖలే మారిపోయిన్,ఎయిర్ పోర్టును తలపిస్తోందన్నారు. లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఫుట్ఓవర్ బ్రిడ్జిలు, ఏసీ వెయిటింగ్ హాళ్లు, నాన్ ఏసీ హాల్స్, ఫుడ్ కోర్టులు, రెస్టారెంట్లు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్లు, టికెట్ కౌంటర్లు, సోలార్ పవర్ ప్లాంట్, రోడ్డు అభివృద్ధి, ప్లాట్ఫారం షెల్టర్ల ను చూస్తుంటే ముచ్చటేస్తోందన్నారు. వాస్తవానికి కరీంనగర్ తోపాటు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ భారత్ పథకంలో చేర్చాలని గతంలో రైల్వే మంత్రిని కోరామని వివరించారు. తొలుత కరీంనగర్ కు ఒప్పుకున్నారు, వచ్చేసారి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా అమ్రుత్ పథకంలో చేర్చుతామని రైల్వే మంత్రి హామీ ఇచ్చారనీ ఆ దిశగా క్రుషి చేస్తానని స్పష్టం చేశారు. హసన్ పర్తి కరీంనగర్ రైల్వే లేన్ ఏర్పాటుకు సంబంధించి సర్వే నిర్వహించి డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా రూపొందించమన్నారు. 61 కి.మీల మేరకు ఈ రైల్వే లేన్ ను నిర్మించడానికి రూ.1480 కోట్లు వ్యయమవుతుందని డీపీఆర్ లో పేర్కొన్నారు. దీనిపై అతి త్వరలోనే కేంద్రం నిర్ణయం తీసుకోబోతోందన్నారు.



# కాల్వ పూడిక తీత పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి

**-చివరి ఆయకట్టు కు నీరు అందేలా పనులు చేపట్టాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలో ఉన్న ఎస్సారెస్పీ కాలువల పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టి పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు ఓదెల మండల కేంద్రం లో ఉన్న ఎస్సారెస్పీ కాలువలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓదెల మండలంలో ఉన్న దాదాపు 40 కిలోమీటర్ల మేర ఎస్సారెస్పీ కాలువలు, ఇతర నీటిపారుదల కాలువలు పూడికతీత, చెత్త తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు ఉపాధి హామీ పథకం కింద చేపట్టాలని, అవసరమైన చోట కాల్వ మరమ్మత్తు పనులు కూడా చేయాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఉపాధి హామీ కూలీలను అధిక సంఖ్యలో నియమించి వర్షాకాలం లోపు కాల్వ పూడికతీత పనులు పూర్తి చేయాలని, కాల్వ చివరి ఆయకట్టు వరకు నీటి ప్రవాహం చేరుకునేలా పనులు జరగాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్



వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఎంపీడీవో తిరుపతి, ఎంపీ ఓ షబ్బీర్, ఏపిఓ రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో కోరారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకం (పిఎంఈజిపి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పిఎంజేజేబీవై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బీవై) పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రజల ప్రయోజ నార్థం అమలు చేస్తున్న ఈ పథకాలను ప్రజలు తప్పనిసరిగా వినియోగిం చుకోవాలని సూచించారు.

## ఆర్థిక సహాయం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని జిఎం కాలనీలో నివాసముండే తాహెరాకు తల్లిదండ్రులు చిన్నప్పుడే మరణించగా, వారి తాత, నానమ్మ వద్ద ఉంటుంది. కాగా ఆమె పెళ్లి కోసం వారు దాతల సహాయానికై ఎదురుచూస్తున్నారు. విషయం తెలుసుకున్న భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు నసీమా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా 32వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఐత శివ రూ.3 వేలు, ఆర్‌కెగ్రూప్ చైర్మన్ రాజ్ కుమార్ రూ.2 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు బొల్లం మధు బాబు, రాజేష్, వహీద్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు సాగుకు రైతులు సన్నద్ధం అవ్వాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు ముందస్తు పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలని, ఈ దిశగా ప్రభుత్వం నుంచి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా వానాకాలం పంట జూన్ నుండి అక్టోబర్ వరకు, యాసంగి పంట నవంబర్ నుండి మార్చి వరకు ఉంటుందని, కాల క్రమేణా వానాకాలం పంట నవంబర్ వరకు, యాసంగి పంట మే మొదటి వారము వరకు పొడగింపబడుతున్నాయని, దీని వలన రైతులు చాలా నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. వానా కాలం వరి పంట సాగును ముందస్తుగా చేపట్టడం వలన పంటను అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారం లోపు కోతలు జరుగుతాయని, అలాగే యాసంగి వరి నారును నవంబర్ 15 నుండి 20 కల్లా సిద్ధం చేసుకుంటే, పంటను మార్చి 3వ వారం నుండి ఏప్రిల్ మొదటి వారాని కల్లా కోసుకోవచ్చని అన్నారు. అకాల వర్షాలు ప్రకృతి వైపరీత్యాలనుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులు ముందస్తు సాగు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## డబ్బు బలంతో కృత్రిమ రాజకీయాలు సరికాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు రోజుకు 18 గంటలు పని చేస్తూ అహర్నిశలు తెలంగాణ ముఖ్యమంత్రితో కలిసి శ్రమిస్తూ ప్రజా సేవకే అంకితమైన దుదిల్ల కుటుంబంపై ఎంపీ వంశీకృష్ణ డబ్బు బలంతో కృత్రిమ కుల రాజకీయాలు చేయడం సరి కాదని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సదానందం, జిల్లా అధ్యక్షులు సంటి మల్లేష్ మాదిగ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 15న సరస్వతి పుష్కరాలను ఘనంగా ప్రారంభించారని తెలిపారు. పుష్కర కార్యక్రమాల ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో పెట్టలేదని రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుపై ఎంపీ వంశీకృష్ణ చేయిస్తున్న, చేస్తున్న అసత్య ఆరోపణలను మాదిగ, మాదిగ ఉపకులాల తరుపున తెలంగాణ మాదిగ దండోరా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఫ్లెక్సీలో పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ ఫోటో లేదని కుల రాజకీయం చేయడం సిగ్గుచేటని అన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా నిలుస్తున్న దుద్దిల్ల కుటుంబానికి అండగా దళిత సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా మంథని మండలం ఇంచార్జి మంతెన కుమార్ మాదిగ, గోదావరిఖని కార్పొరేషన్ ఇంచార్జి ఆవునూరి రాంబాబు మాదిగ, జిల్లా యువసేన నాయకులు అరికిల్ల భరత్ మాదిగ, రామగుండం నియోజవర్గ ఇంచార్జి కుంటాల కిషన్ మాదిగ, మారుపాక సంపత్ తదితరులున్నారు.

## భాగ్యరెడ్డి వర్మ గొప్ప సంఘ సంస్కర్త వారి సేవలు చిరస్మరణీయం

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



సంఘ సంస్కర్త ఎంవి.భాగ్యరెడ్డి వర్మ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందరికి ఆదర్శమైన వ్యక్తని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. సంఘ సంస్కర్త ఎంవి.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘ సంస్కర్త ఎంవి.భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకొని కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముందుగా ఎంవి.భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడుతూ సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ హైదరాబాద్ సంస్థానంలో సంఘ సంస్కరణకు కృషి చేసిన మహోన్నతుడని, సంఘ సంస్కరణల కోసం అనేక పోరాటాలు చేశారని తెలిపారు.దళిత అభ్యున్నతికి ఎంతగానో కృషిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం, ఆర్ఐలు దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, అర్మ్డ్, స్పెషల్ పార్టీ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కొనరావుపేట మండల కేంద్రంలో చోరీ

**- డాగ్ స్క్వాడ్‌తో సోదాలు నిర్వహిస్తున్న పోలీసులు**
**- రూ.40వేల కిరాణం సామాను, రూ.10వేల నగదు అపహరణ**

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండల కేంద్రంలో ఓ కిరాణం దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. 40వేల కిరాణం సామాను, 10వేల నగదును అపహరించుకొని వెళ్లారు. విషయం తెలుసుకున్న కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి డాగ్ స్క్వాడ్‌తో సోదాలు నిర్వహించారు. కొనరావుపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి పోలీస్ స్టేషన్‌కు కూత వేటు దూరంలో ఉన్న పుల్కం జలంధర్‌కు చెందిన హోల్‌సేల్ కిరానం దుకాణం డోర్లు పగలగొట్టి లోనికి చొరబడి పదివేల నగదు సుమారు 40వేల విలువగల సామాగ్రిని అపహరించారు. కొనరావుపేట మండల కేంద్రంలో డిజె సౌండ్ ఓ పెండ్లి సందడిలో ఉండగా ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు సౌండ్‌కు వినపడకుండా ఉంటుందని భావించి డోర్లు పగలగొట్టి దొంగతనానికి పాల్పడ్డారు.

## హోటల్‌పై కొరఢా ఝులిపించి మున్సిపల్ అధికారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లిలోని ఓ హోటల్‌పై మున్సిపల్ అధికారులు కొరఢా ఝుళిపించారు. రుచికరమైన అల్పాహారాలు అతి తక్కువ ధరకేనంటూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుండగా ఓ పాత్రికేయుడు ఇచ్చిన సమాచారంతో మున్సిపల్ అధికారులు రంగంలోకి దిగారు. జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ హోటల్‌పై దాడి నిర్వహించి ఐదువేల రూపాయల ఫైన్ వేశారు. టిఫిన్ చేస్తుండగా చట్నీలో రెండు ఈగలు రావడంతో ఆ పాత్రికేయుడు హోటల్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని తక్షణమే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అక్కడికి చేరుకున్న మున్సిపల్ అధికారులు హోటల్ నిర్వహకులకు ఫైన్ వేసి, మరోసారి ఇలాంటివి జరిగితే హోటల్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోని చాలా హోటల్స్‌లో ఇదే పరిస్థితి ఉందని, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి హోటల్స్‌ను తక్షణమే సీజ్ చేయాలంటూ ఈ సందర్భంగా ప్రజలు డిమాండ్ చేశారు.

## బదిలీపై వెళ్తున్న స్పెషల్ బ్రాంచ్ ఎసిపి, ఇన్‌స్పెక్టర్‌లకు ఘన వీడ్కోలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎసిపిగా సేవలందించిన ఏసీపీ రాఘవేంద్ర రావు హైదరాబాద్ సిటీ ఎస్ఆర్ నగర్ ఎసిపిగా, ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సిపి అంబర్ కిషోర్ వారికి శాలువా కప్పి, మెమోంటో అందజేసి విధుల పట్ల వారి యొక్క అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో వారు నిర్వర్తించిన విధులను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఘనంగా పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ఆనంద్‌నగర్ లో గల శ్రీ పంచ ముఖఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద హను మాన్‌జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఉద్దండి శ్యాంసుందర్, శ్రీధర్, వెంకటేశ్వరశాస్త్రి, శ్రీకాంత్ లో ఆలయంలో ఉదయం సుప్రభాతం, అభిషేకం, హవనం, పూర్ణాహుతి, అవబృత స్నానం తో పాటు ప్రత్యేకపూజలు చేపట్టారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జువ్వాడి కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు, మండలఅధ్యక్షులు తిరుమలగంగా ధర్, కొంతం రాజం, యూత్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్



గుంటుక జ్ఞానేశ్వర్ లక్ష్మీబాయి, గుంటుక మహేష్, గాండ్లోజీ రాజయ్య, సంగ లింగం, కైరం కొండ సత్యనారాయణ, అన్నం హరీష్, బట్టు శేఖర్ లతో పాటు ఆలయ నిర్వహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల రూరల్ :

మండలంలోని కల్లూరు గ్రామంలో కొలువై ఉన్నటువంటి వీరహనుమాన్ దేవాలయంలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వీరాంజనేయస్వామి వారికి అభిషేకములు, అర్చనలు పూలాభిషేకం ఘనంగా నిర్వహించారు. అనంతరం మహాఅన్నదాన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వనతడుపులఅంజయ్య, దారిశెట్టి రాజేష్ దొంతుల దేవేందర్, గంజిరాజు, కనకయ్య మల్లయ్య, వి రాజు, నరసయ్య లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి, శేఖర్, గజంకిషన్, రవి, ప్రధాన అర్చకులు శ్రీ నారంభట్ల భరద్వాజ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధిపొందుటకు దరఖాస్తు చేసుకున్న ఈబీసి, ఎస్ టి , మైనారిటీ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ల లబ్ధిదారులకు మండల స్థాయి కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ వోదెల రామకృష్ణ, ఏపీఎం శంకర్, వివిధ బ్యాంకుల మేనేజర్ లు, ఫీల్డ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు భోధనా నైపుణ్యాలు మెరుగుపరుచు కోవాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో ని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో 3వ రోజు మండల స్థాయి కెపాసిటీ బిల్డింగ్ పై శిక్షణ జరిగింది. ఈ శిక్షణలో కోరుట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ఈ శిబిరం రిసోర్స్ పర్సన్స్ తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ సబ్జెక్ట్ లపై డిజిటల్ మోడ్ లో ఐఎఫ్ఈ ప్యానెల్ బోర్డ్ లను ఉపయోగించి శిక్షణ ఇవ్వడం జరిగి కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ నూతన పద్ధతుల్లో విద్యాబోధన, ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుటకు ప్రతి ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మధ్య స్నేహపూరిత సంబంధాలు ఏర్పరుచుకోవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్, సిరిపురం శ్రీనివాస్, అంకం దామోదర్, గంగుల రణధీర్, అన్నం మహేష్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, మన్విత, జ్యోతి పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుది బూటకపు ఎన్ కౌంటర్ అని, దీనిపై సుప్రీం కోర్ట్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి డిమాండ్ చేశారు. నంబాల కేశవ రావు బూటకపు ఎన్ కౌంటర్‌ను నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జనవరి 1 నుండి ఇప్పటి వరకూ 525 మందిని ఎన్‌కౌంటర్‌లతో హత్య చేయడం హేయమైనచర్యఅని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీతో శాంతిచర్చలు జరపాలని కేశవరావు బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సుదర్శన్, ముడిమడుగుల మల్లన్న, బొంకూరి లక్ష్మణ్, బాలసాని రాజయ్య, రవి, రెడ్డి రాజుల సంపత్, నారావినోద్, పుల్ల సుచరిత, ఎరుకల రాజన్న, గుమ్మడి కొమురయ్య, గాండ్ల మల్లేశం, రామిళ్ల బాపు, బండారి రాజలింగు, శ్రీపతి రాజగోపాల్, బండి శంకర్, మంచినీళ్ల లింగ న్న తదితరులున్నారు.

## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదు

రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ప్రభుత్వ విప్ వడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ,ప్రభాత వార్త:



రైతాంగ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ఏ లాంటి నిబంధన లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో 428 వద్ద కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ రోజు వరకు 65,554 మంది రైతుల నుండి 3.88 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, దీనికి గాను 723.46 కోట్ల రూపాయలను 54132 మంది రైతుల ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. మిగిలిన రైతులకు కూడా డబ్బులు జమ చేస్తాంఅన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులు తమ వద్ద ఎప్పుడూ కొనుగోలు చేస్తారో అని పడిగాపులు కాయల్సిన పరిస్థితి ఉండేదని, కానీ మన ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మద్దతు ధరతో గ్రేడ్ ఏ రకానికి క్వింటాల్ కు 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు, సన్న రకాలకు 5వందల బోనస్ లు అదనంగా చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుంది అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఇంకా 15 శాతం వడ్లు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయని, నిన్నటి నుండి కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం తడవడం జరిగిందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అన్నారు. రైతులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, మిగిలిన ఆ 15 శాతం వడ్లను కూడా హామలీల సంఖ్యను పెంచి కొనుగోళ్ళు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది అన్నారు. గత ప్రభుత్వ పాలకులు రైతుల గురించి పట్టించుకోలేదని, గతంలో మంత్రిగా వ్యవహరించిన కొప్పుల ఈశ్వర్ వద్దకు రైతులు వెళ్ళి మిల్లర్లు కటింగ్ పేరుతో దోచుకుంటున్నారు అని విన్నవించినా వెళ్లి మిల్లర్లతో మాట్లాడుకోవాలని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగింది అన్నారు. మా ప్రభుత్వంలో ఎక్కడ రైతులకు ఇబ్బందులు కలిగించకుండా, ఎక్కడ కటింగ్ లేకుండా పూర్తిగా పారదర్శకతతో జిల్లా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని, గత ప్రభుత్వంలో రైతులుకు ట్రక్ షీట్లు, ధర్మ కంట రసీదులు ఇలాంటివి ఇచ్చేవారు కాదని, ఒక సంచికి 6 నుండి 9 కిలోల వరకు కటింగ్ చేసేవారు అన్నారు. మా ప్రభుత్వంలో నిబంధనలకు అనుగుణంగా పూర్తిగా అధికారుల పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు విషయంలో కూడా ఆ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వం స్థలంలో కేంద్రాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా విత్తనాలు, ఎరువుల సరఫరాలో జాప్యం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం పనిచేస్తుందని సకాలంలో ఎరువులు విత్తనాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నదని పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చలేకపోయారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటు రైతులను ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. కోరుట్ల పట్టణానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు 9 లక్షల 67వేల విలువగల, మండలానికి చెందిన కోరుట్ల మండలానికి 19 మంది లబ్ధిదారులకు 5 లక్షల 20వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోట నారాయణ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ లతోపాటు కోరుట్ల పట్టణ, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శనీయమని కోరుట్ల మున్సిపల్ కమీషనర్ మారుతీ ప్రసాద్ అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాగ్య రెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని, ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ, మేనేజర్, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

## అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

లింగ సమానత్వం పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరుగుతున్న ఐదు రోజుల ఉపాధ్యాయులు వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి హాజరై నారు .సందర్భంగా అదనపు కలెక్టర్ బి ఎస్ లత మాట్లాడుతూ లింగ సమానత్వం పై వారు మాట్లాడుతూ మహిళలకు పురుషులకు రాజ్యాంగం సమాన హక్కు కల్పించింది అని మన పాఠశాలలో గాని మన ఇంటిలో గాని బాలబాలికలను సమానంగా చూడాలని వారి కోరారు విద్యార్థులను బాగా చదివించాలి ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించాలని మంచి విద్యావంతురాలైన స్త్రీ కుటుంబాన్ని చక్కగా పోషిస్తుందని వారు తెలిపారు ప్రభుత్వ పాఠశాలలు చాలా చక్కగా పనిచేస్తున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ రిసోర్స్ పర్సన్స్ సిహెచ్ పి శ్రీనివాస్ నాయుడు కృష్ణ సాయి రాజకుమార్ చంద్రశేఖర్ దేవేందర్ రెడ్డి జగదీశ్వర్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్‌రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# దళిత ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ

**-అడిషనల్ ఎస్పీ భీమ్ రావు**

**-ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:






దళిత ఉద్యమానికి పునాది వేసిన గొప్ప సంఘ సంస్కర్త భాగ్యరెడ్డి వర్మ అనిఅడిషనల్ ఎస్పీ భీమ్ రావు పేర్కొన్నారు.భాగ్యరెడ్డి వర్మ జయంతిని పురస్కరించుకోని జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయములో గురువారం ఏర్పాటు చేసిన కార్యాక్రమములో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు భాగ్యరెడ్డివర్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ... దళిత ఉద్యమానికి పునాదులు వేసిన ప్రముఖ సంఘ సంస్కర్త. హైదరాబాద్ సంస్థానంలో ఆయన చేసిన కృషి సామాజిక న్యాయం, విద్యా అభివృద్ధి, దురాచారాల నిర్మూలన వంటి అనేక రంగాల్లో మార్గదర్శకంగా నిలిచిందని అన్నారు. మొదట దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్రమండలి, మన్య సంఘం, సంఘసంస్కార నాటకమండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరాబాదు ప్రాంతంలో సంఘసంస్కరణలకై కృషిచేశాడు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రతి సంవత్సరం మే 22న ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తు_నామని అన్నారు. భాగ్యరెడ్డివర్మ గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మ్నన ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.యొక్క కార్యక్రమంలో ఎస్ బి డిఎస్పి వెంకటరమణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఆర్ ఎస్ ఐ రమేష్ , డి పిఒ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీరాములపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఏరువాక కరీంనగర్ శాస్త్రవేత్తలు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం జగిత్యాల శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులతో కలిసి జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం శ్రీరాముల పల్లి గ్రామంలో రైతు మంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని గురువారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏడీఆర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ రైతులకు సాగునీటి యాజమాన్యం పంట మార్పిడి విధానం పర్యావరణాన్ని కాపాడడం చెట్లను పెంచడం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. వరి పంటలో అధిక దిగుబడులు సాధించడానికి ఏ దశలలో నీటి తడులు అందించే విధానం సాగునీటిని ఆదా చేసే విధానం పై రైతులకు వివరించారు. చెట్లను పెంచడం ద్వారా కాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడే విధానాన్ని తెలియజేశారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం కరీంనగర్ శాస్త్రవేత్త డాక్టర్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఇతర ఎరువుల వాడకం, యూరియా మోతాదులో వాడుకోవాలని, రసీదు తీసుకోవడం, విత్తన శుద్ధి చేసుకోవడం పలు అంశాలపై అవగాహన కల్పించారు. అధిక మోతాదులో యూరియా వాడకం చేస్తే తెగుళ్ల ఉధృతి పెరగడమే కాకుండా పురుగుమందుల వాడకం పెరిగి పర్యావరణ కాలుష్యంతో పాటు పెట్టుబడులు పెరుగుతాయని యూరియా వాడకం తగ్గిం చాలని సూచించారు. విత్తన శుద్ధి ప్రాముఖ్యత లాభాలు వివిధ పంటల్లో విత్తన శుద్ధి చేసుకునే విధానం, విత్తన శుద్ధికి పంటల వారీగా వాడవలసిన మందులు వాటి మోతాదు గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారిని జ్యోతి మాట్లాడుతూ రైతులు వరి మొక్కజొన్న పంటలే కాకుండా ఇతర పంటలైన పామాయిల్ వంటి పంటను వేసుకోవడం వల్ల అధిక ఆదాయం



పొందే అవకాశం ఉంటుందని రైతులకు తెలిపారు. వివిధ పంటలో యాజమాన్యం ప్రభుత్వ పథకాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీల గురించి వివరించారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అమలు చేసే వ్యవసాయ పథకాలను అందుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో ఉసిరి చెట్లు నాటి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన అధికారి వేణు, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, అభ్యుదయ రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీర్ పూర్ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం సందర్శించిన జిల్లా విద్యాధికారి

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము సందర్శించినట్టు మండల విద్యాశాఖ అధికారి నాగభూషణం తెలిపారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు ఇన్ సర్వీస్ ట్రైనింగ్ ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ద్వారా మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్స్ కి ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్స్ కి నిర్వహిస్తున్నటు వంటి ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ బీర్పూర్ నందు నిర్వహించే శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అభినందించినట్టు తెలిపారు.శిక్షణ కేంద్రాన్ని ఉద్దేశించి జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల స్థాయికి అనుగుణంగా పాఠశాలలో విద్యాబోధన జరగాలని నేటి ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా బోధనలో మార్పులు తీసుకొస్తూ విభిన్న రీతులలో విద్యార్థి శారీరక మానసిక రంగాలలో అభివృద్ధి చెందే విధంగా విద్యాబోధన జరగాలని తెలిపినారు. శిక్షణ ఇచ్చే ఆర్పీలను ఉద్దేశించి శిక్షణ ఇచ్చే విధానాన్ని పరిశీలించి అభినందించినారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు వివిధ సబ్జెక్టుల ఆర్పీలు ,సిఆర్పిలు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## రైతుల సమస్యపై అధికారులకు మాజీ మంత్రి పలు సూచనలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ హబ్సి పూర్ గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్ ఎత్తు కావడంతో కేంద్రానికి వచ్చే వాహనాలకు విద్యుత్ తీగలు తగులుతుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి ధాన్యం తరలింపు నిలిచిపోయిందని గ్రామస్తులు మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన మాజీమంత్రి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి విద్యుత్ అధికారులతో మాట్లాడి అడ్డుగా ఉన్న విద్యుత్ తీగల ఎత్తు పెంచాలని సూచించారు అధికారులతో మాట్లాడి వాహనాలు పంపాలని సూచించారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయంలో హనుమాన్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

## భాగ్యరెడ్డి గొప్ప సంఘసంస్కర్త : కలెక్టర్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. గురువారం జిల్లాకలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ శ్రీ మ్యాదరి భాగ్య రెడ్డి వర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, భాగ్యరెడ్డి వర్మ దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందారు, హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి , వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని మన్యసంఘం, సంఘ సంస్కార నాటకమండలి , అహింసా సమాజం లను స్థాపించి హైదరాబాద్ ప్రాంతంలో సంఘ సంస్కరణలకై కృషి చేసాడని పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, దళిత సంఘ నాయకులు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:





జర్నలిస్టులు ప్రజలకుప్రభుత్వానికి వారధి గా ఉంటూ,ఒత్తిళ్లకు,ప్రలోభాలకు లొంగని మనస్తత్వంతో సమాచారాన్ని వెలికి తీయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.ఇటీవల నూతనంగా ఎన్నికైమెట్ పల్లి ప్రెస్ క్లబ్ (డబ్ల్యూ జె)అధ్యక్ష,కార్యవర్గ పరిచయ కార్యక్రమాన్ని పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని.. నూతన అధ్యక్షుడిగా నాంపల్లి నమ్మాద్రి,ప్రధాన కార్యదర్శిగా మేన్నేని వేణురావు, ఉపాధ్యక్షుడిగా అరిసె రాజేష్,సంయుక్త కార్యదర్శిగా బెజ్జారపు నవీన్, కోశాధికారిగా ముదాం శ్రీనివాస్, కార్యనిర్వహణ సభ్యుడు అనుపురం సతీష్ గౌడ్,గౌరవ అధ్యక్షుడుగా సొడల కమలాకర్, గౌరవ సలహాదారులు అలాల వీరిని ఎమ్మెల్యే సంజయ్ ఘనంగా శాలువాలతో సన్మానించి, నూతన పాలక వర్గానికి అభినందనలు తెలియచేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..జర్నలిస్టులు తప్పని సరిగా సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, జర్నలిజంలో ప్రతిభ పాటవాలు చూపితే సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు.ప్రజా ప్రయోజనాలే పరమాధిక భావించాలని, సమాజంలో నిజమైన వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు నేటికీ తీరలేవని, జర్నలిస్టుల అభివృద్ధికి కృషి చేస్తుంటే కొన్ని రాజకీయ శక్తులు అడ్డుకోవడం చాలా బాధా కరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ సభ్యులు స్వరూప్ వెంకట రమణ,అల్లె సంతోష్, కోటగిరి అరుణ్ గౌడ్,గుజ్జేటి శ్రీనివాస్,పాంపట్టి అనిల్,రాచమల్ల చంద్రశేఖర్,వసీం, ప్రసాద్ పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఎప్పుడైన అనారోగ్యం పాలైతే చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు.పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండలానికి చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు.మండలంలోని 36 మంది లబ్ధిదారులకు రూ.8,69,000/లు,పట్టణానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ. 5,85,000/ల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వొజ్జెల



శ్రీనివాస్,అంగడి పురుషోత్తం,పీసు తిరుపతి, మార్గం హన్మాండ్లు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త:



నిరుపేద ప్రజలకు వరంలా ముఖ్యమంత్రి సహాయ నిధి పనిచేస్తుందని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఎనిమిది లక్షల ఇరవై ఎనిమిది వేళ రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చేయూతని అందిస్తుందని. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, జాజాల జగన్ రావు, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, దొంతుల తుకారం, దుద్దుల మైపాల్, రెబ్బటి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జువ్వాడి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోదూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం తప్ప తాలు పేరుతో కోతలు విధించి రైతులను ఇబ్బంది పెట్టిందని, అలాగే అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని గత ప్రభుత్వం కొనుగోలు చేయలేదని రైతులకు నష్టం చేసిందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా తడిసిన దాన్యం కొనుగోలు చేసి సకాలంలో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఏలాల వెంకట్ రెడ్డి రాజేష్ భూస రాజేశ్వర్, దామెర శ్రీనివాస్, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

## చిత్ర పటాలకు పాలాభిషేకం

గోదావరిఖని, ప్రభాతవార్త:

లారీ యాజమానుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సంఘం కార్యాలయం వద్ద అధ్యక్షులు కుందూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, తాజా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కుందూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద రిటర్న్ లారీలకు రూ.152 మాత్రమే వసూలు చేయాలని ఎమ్మెల్యే ఒప్పందం చేయించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటే సంఘం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిప్పారపు శ్రీనివాస్,గట్ల రమేష్, ఎండీ. ముస్తఫా, తిరుపతి, కళ్యాణి సింహాచలం, ధూళికట్ట సతీష్, వంశీ, లారీ యజమానులు పాండు రంగా రావు, అమ్ము, ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి శ్రీనివాస్ తదితరులున్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్ట్ కార్యవర్గానికి సన్మానం

మెట్‌పల్లి టౌన్,ప్రభాతవార్త:



పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్ష,కార్యవర్గాన్ని గురువారం మండల పరిషత్ సమావేశమందిరంలో ఘనంగా సన్మానించారు.అనంతరం అయన మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే సమాజంలో జరిగే మంచి,చెడు విషయాలను తెలియ జేసేవారని అన్నారు.ఈకార్యక్రమంలో వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షుడు చకినం కేదార్నాథ్,దేవరశెట్టి రమేష్, స్వామీనాథ్ పాల్గొన్నారు.

## ఎస్సైని సన్మానించిన నాయకులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఉత్తమ ఎస్ఐగా ఎంపిక అయిన ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో సన్మానించారు. హైదరాబాద్ డీజీపీ కార్యాలయం నందు రాష్ట్ర స్థాయిలో 10 ఎంపిక అయిన ఉత్తమ ఎస్ఐలను డీజీపీ జితేందర్ ప్రశంస పత్రం ఇచ్చి అభినందనలు తెలుపగా, అందులో జగిత్యాల జిల్లా నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ ఎంపిక కావడంతో ఎస్సై అనిల్ ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్ ,మెట్ పల్లి మాజీ పట్టణ అధ్యక్షులు కుతుబుద్దీన్ పాషా , యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, ఎన్ఎస్ యుఐ కార్యదర్శి చీమల రాజు, మాజీ ఎంపీటీసీ తిమ్మని రాములు, కనుక దినేష్ ,హరిదాసు, కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆలయ గోపురం ధ్వంసం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



మండలంలోని గోదూరు గ్రామ శివారులో గల హనుమాన్ ఆలయం గోపురంపై బుధవారం రాత్రి పిడుగు పడటంతో ఆలయ గోపురం ధ్వంసం అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న జువ్వాడి కృష్ణారావు ఆలయాన్ని సందర్శించి దేవాదాయ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి విషయాలు వివరించారు. ఆలయ గోపురం నిర్మాణానికి నిధులు మంజూరి అయ్యే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఏలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకట స్వామి, విడిసి చైర్మన్ వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు




## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలని జిల్లా రెడ్ క్రాస్ కమిటీ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ.ఆర్.సీ.ఎస్) సేవలు, ఎన్నికల నిర్వహణ ,సభ్యత్వాల నమోదు తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అందించిన సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇతర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ.. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ గడువు తేదీ 8.5.2025 నాటికి ముగిసిన నేపథ్యంలో నూతన కమిటీ కోసం ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. వేములవాడ లోని ఏరియా హాస్పిటల్ ఆవరణలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు



కోసం స్థలం కేటాయించామని తెలిపారు. భవన నిర్మాణానికి నిధులు దాతల నుంచి సేకరించాలని, ఐఆర్సీఎస్ రాష్ట్ర చైర్మన్ గవర్నర్ దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. అలాగే నూతన సభ్యత్వాలు చేయించాలని పేర్కొన్నారు.సమావేశంలో జిల్లా రెడ్ క్రాస్ సభ్యులు, ఉపాధ్యక్షులు రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రాయకరరావు వేణు కుమార్.ప్రధాన కార్యదర్శి తాటిపాముల శివప్రసాద్. కోశాధికారి బుడిమె శివప్రసాద్. కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్. యెల్ల లక్షీ ్మనారాయణ. దేవులపల్లి రాజమల్లు. చిదుర నాగ శంకర్. కమటాల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

జిల్లాలో మాదకద్రవ్యాలు (డ్రగ్స్) నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం వారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేష్ బి గీతే, ఇతర అధికారులతో కలిసి నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పాఠశాలలో పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటి పై నిఘా పెట్టాలని అన్నారు. పాఠశాలలు మరియు కళాశాలలు పునఃప్రారంభం జరిగిన తర్వాత డ్రగ్స్ నియంత్రణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్



జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసిల్దార్, ఎంపిడిఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి దాని నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్న బార్, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని, జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు, ఇటుక బట్టీల వద్ద అసిస్టెంట్ లేబర్ అధికారి ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వీటిలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు.

## రోడ్డున పడేసిన రోడ్డు ప్రమాదం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఇచ్చిన మాట ప్రకారం కేటీఆర్ సౌదీలో చికిత్స పొందుతున్న మహేష్ ను హైదరాబాద్ కు రప్పించి కిమ్స్ ఆసుపత్రి లో జాయిన్ చేశారు. సౌదీలో 15 రోజుల క్రితం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తు తనతో పాటు ప్రయాణిస్తున్న 8 మంది మృతి చెందగా ఒక్కడే తీవ్ర గాయాలతో బయటపడ్డ రాజన్న సిరిసిల్ల జిల్లా మండేపల్లి కి చెందిన మంద మహేష్ కుటుంబాన్ని ఇటీవల బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సమయంలో సెల్ఫీ వీడియో ద్వారా తనను స్వదేశానికి తీసుకెళ్ళాలని కేటీఆర్ ను వేడుకోగా మహేష్ కి ధైర్యం చెప్పి.. ఆదుకుంటానని కేటీఆర్ భరోసానిచ్చారు. కేటీఆర్ చొరవతో మహేష్ కు ట్రీట్మెంట్ చేస్తామని అంగీకరిస్తూ సౌదీలోని ప్రభుత్వ ఆసుపత్రికి కిమ్స్ యాజమాన్యం లేఖ రాసింది. కేటీఆర్ చెప్పినట్లుగానే సౌది దవాఖాన నుంచి స్వదేశానికి మహేష్ చేరుకున్నాడు. హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం నేరుగా మహేష్ ను తీసుకెళ్లి కిమ్స్ ఆసుపత్రిలో స్థానిక నాయకులు చేర్పించారు,.

## బిటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకునికి సన్మానం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బెంద్రం తిరుపతి రెడ్డి ని ఇల్లంతకుంట గౌడ సంఘ సభ్యులు గురువారం ఘనంగా సన్మానించారు. గౌడ సంఘ భవనంలో గౌడ సంఘ సభ్యులు అందరూ కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొయ్యడ రాజయ్య మాట్లాడుతూ సామాజిక సేవా తత్పరుడు బెంద్రం తిరుపతి రెడ్డి అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద వాడికి నేనున్నాను అని భుజం తట్టి సాయం చేసే గొప్ప దాత అని కొనియాడారు. ఇప్పటి వరకు 505 మంది పెండ్లి జంటలకు టేకు మంచాలు అందించిన మహోను భావుడు అని కీర్తించారు. , బండారి రాజు, అంతటి శ్రీనివాస్, అంతటి రాజయ్య, అంతటి బాలయ్య,బండారి సత్తయ్య, ముంజ భాస్కర్ గౌడ్,అంతటి సత్యం, అంతటి పరుశురాం, బండారి పరుశురాం, సుధగోని నాగేంద్రం, అంతటి బాలయ్య, సార రమేష్, గైని మల్లేశం, దుబాయ్ శీను తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యం రైస్ మిల్లకు తరలింపు

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయగా వర్షాల మూలంగా ధాన్యాన్ని తడిచి మొలకెత్తిన మిగిలిన ధాన్యాన్ని గురువారము రైస్ మిల్లర్లకు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లో ఏ ఒక్క రైతు కంటనీరు పెట్టకూడదని ఉద్దేశంతో ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపడుతున్నట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హమీద్ అన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టకుండా పరిష్కార మార్గం వెతికి ప్రతి ఒక్క రైతును కాపాడుకునేందుకు ప్రభుత్వంలోని అధికార యంత్రాంగం పనిచేస్తున్నట్లు తెలిపారు. రైతు కళ్ళలో ఆనందం కనిపించడమే ప్రభుత్వ లక్ష ్యమని పేర్కొన్నారు. తహసిల్దార్ మారుతి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి, మాజీ ఎంపీటీసీ భూమరాజం, ఐకెపి పద్మ లతోపాటు ఐకెపి సిబ్బంది దగ్గరుండి తడిసిన ధాన్యాన్ని రైస్ మిల్ కు తరలించారు.

## మంగళగడ్డ వీరాంజనేయ ఆలయంలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవాముస్తాబాద్

మండలంలోని పలు ఆలయాలలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు శర్మ ప్రధాన అర్చకులు పట్టణంలోని మంగళగడ్డ వీరాంజనేయ హనుమాన్ ఆలయంలో గురువారం పెద్ద హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు,పూజా అలంకరణ, చందనం వేసి, తమలపాకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద దంపతులచే దీక్ష పరులచే హోమం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దీక్షపరులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి నూతన టీం లీడర్ గా పొత్తూరి రాజు ఎన్నిక

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



తెలంగాణ సాంస్కృతిక సారధి రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల టీమ్ లీడర్ గా పొత్తురు రాజు ఎన్నికయ్యారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కోఆర్డినేటర్ వంతడుపుల గణేష్ ఆదేశాల మేరకు పొత్తూరి రాజును టీం లీడగా, గౌరవ సలహాదారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య మరియు కార్యవర్గ సారధి సభ్యులందరూ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది.

## గ్రామ పాలన అధికారి పరీక్షను సజావుగా నిర్వహించాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

గ్రామ పాలన అధికారి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ మే 25 ఆదివారం నాడు ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలకు సిరిసిల్ల జిల్లాలో 65 మంది అభ్యర్థులు హాజరవుతారని, గీత నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నోడల్ అధికారిగా ఈ పరీక్షలు జరుగుతాయని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ఉదయం 8 గంటల వరకు ప్రశ్నాపత్రాలు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్!! చేతి గడియారాలు అనుమతి లేదని అన్నారు. పరీక్షల ముగిసిన తర్వాత అభ్యర్థుల జవాబు పత్రాలను సీజ్ చేసి ఎస్కార్ట్ తో కన్వీనర్ జేఎన్టీయూ హైద్రాబాద్ కు పంపాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రంలో ప్రతి బెంచ్ కు ఒక అభ్యర్థి ఉండేలా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 10 గంటలకు మూసివేయడం జరుగుతుందని గేటు మూసివేసిన తర్వాత అభ్యర్థులను లోనికి అనుమతించవద్దని పరీక్షా సమయంలో నిరంతరాయంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాలలో గోడ గడియారాలు ఏర్పాటు చేయాలని,ప్రతి అరగంటకు అభ్యర్థులకు సమయం తెలిసేందుకు మోగాలని , పరీక్ష కేంద్రాల పరిసరాల్లో న జిరాక్స్ షాపులను మూసివేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ ప్రిన్సిపల్ శారద ఎం.డి.సెస్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి వర్మ ఘనంగా జయంతి!

!వేడుకలుదళిత వైతాళికులు,సంఘ సంస్కర్తగా ప్రఖ్యాతులైన భాగ్యారెడ్డి వర్మ జయంతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం భాగ్యరెడ్డి వర్మ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు జిల్లా ఎస్పీ బి గితే మహేష్ అర్పించారు.ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ భాగ్యరెడ్డి వర్మ ఒక గొప్ప సంఘ సంస్కర్త, దళితు వైతాళికుడు అని కొనియాడారు.స్వాతంత్రంకు ముందు దళితుల హక్కులు, సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని, హైదరాబాద్ సంస్థానంలో అనేక దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వేల మంది విద్యార్థులకు విద్య అందించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడని కొనియాడారు.స్వాతంత్ర్య రాక ముందే సమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక వివక్షత లు,అసమానతలు,మూడ నమ్మకాలపై గళమెత్తి పోరాటం చేశారని కొనియాడారు.జోగిని,దేవదాసి వ్యవస్థలపై పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి పద్మ, ఆర్.ఐ యాదగిరి,ఆర్.ఎస్.ఐ జునైద్,కార్యాలయా సిబ్బంది పాల్గొన్నారు..

# ఏది చిన్న యుద్ధం..ఎవరు గొప్ప ఖర్గేజీ..

**రాహుల్ గాంధీవి దేశ ద్రోహ వ్యాఖ్యలు**

**దేశ విచ్చిన్న శక్తుల కుట్రలను తిప్పికొట్టేందుకే హిందూ ఏక్తా యాత్ర**

**క్రేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్**

<u>కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:</u>

"పాకిస్తాన్ పై చిన్నపాటి యుద్ధమే జరిగిందని భారత సైన్యం పోరాటాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అడుగుతున్నా.... అమెరికా ట్విన్ టవర్స్ పై అల్ ఖైదా దాడి చేసి 6 వేల మందిని చంపితే... 10 ఏళ్ల దాకా అగ్రరాజ్యం ఏమీ చేయలేకపోయింది. 10 ఏళ్ల తరువాతే ఒసామా బిన్ లాడెన్ ను పట్టుకుని చంపింది. కానీ పెహల్గాం ఘటన జరిగిన 15 రోజుల్లోనే ఉగ్రవాదుల అంతు చూసిన సైన్యం భారత సైన్యానిదే. ఎవరు గొ?"అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. "పాకిస్తాన్ లోపలకు వెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? పాకిస్తాన్ ఆర్మీకి చెందిన 11 మిలటరీ బేస్‌లను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? 20 శాతం మేరకు పాకిస్తాన్ మిలటరీ మోలికవసతులను ధ్వంసం చేయడం చిన్న యుద్ధమా? భారత సైన్యం దెబ్బకు భయపడి యుద్ధం ఆపాలంటూ కాళ్లబేరానికి రావడం చిన్న యుద్ధమా?...ఏది చిన్న యుద్ధమో ఖర్గే సమాధానం చెప్పాలని"సవాల్ విసిరారు. రాఫెల్ విమానాలు, భారత సైన్యం పోరాటాలపై రాహుల్ గాంధీ చులకనగా మాట్లాడుతున్నారని దుయబట్టారు. అందుకే రాహుల్ గాంధీకి భారతదేశంలో కంటే పాకిస్తాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారన్నారు. పాకిస్తాన్ సోషల్ మీడియాలో రాహుల్ గాంధీ ట్రెండింగ్ లో ఉండటమే ఇందుకు నిదర్శమన్నారు.కరీంనగర్ లో ఏక్తా యాత్ర ప్రారంభిస్తే నన్ను హిందూ పిచ్చోడని హేళన చేశారు. ఏక్తా యాత్ర రోజే పోటీ యాత్రలు పెట్టి విచ్చిన్నం చేయాలని చూశారు. బండి సంజయ్ చాలా అద్రుష్టవంతుడు,తరలివచ్చిన ఈ జనాన్ని చూస్తుంటే ఎందాకైనా పోరాడాలన్పిస్తోందన్నారు.ఇక నా జీవితాన్ని హిందుత్వం, సనాతన ధర్మం కోసమే బతుకుతానని మొక్కినని తెలిపారు. అమ్మవారు కరుణించి మళ్లీ నాకు పునర్జన్మని చ్చిందన్నారు.పెహల్గాం ఘటన తరువాత హిందువుల్లో ఐక్యతగా ఉండాలనే ఆలోచన వచ్చిందన్నారు.అప్పుడు మోదీ ఏం చేశారో చూశారో తెలుసు కదా?. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి ఆ ఉగ్రవాదులకు నా అన్న వాళ్ల లేకుండా భారత సైన్యం చేసిందన్నారు.ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేశామన్నారు.గురువారం కరీంనగర్ లో హిందూ ఏక్తా యాత్రను బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించి, ప్రసంగించారు..





యుద్ధంలో ఎన్ని భారత రాఫెల్ విమానాలు ఎన్ని ధ్వంసమయ్యాయో లెక్క చెప్పాలని రాహుల్ గాంధీ మాట్లాడటం సిగ్గుచేటన్నారు.దేశ సైన్య శౌర్య పరాక్రమాలను పొగడాల్సింది పోయి తక్కువ చేసి చూపుతారా?. రాహుల్ గాంధీకి భారత దేశంలో కంటే పాకిస్థాన్ లోనే ఎక్కువ మంది అభిమానులున్నారట అని అన్నారు.ట్రంప్ కు భయపడి మోదీ యుద్ధం ఆపేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ హయాంలో యుద్ధం జరిగితే పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేసినప్పుడు పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేదో సమాధానం చెప్పాలన్నారు. దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయుల్ని దేశమంతటా ఏరివేస్తుంటే మీరెందుకు సైలెంట్ గా ఉన్నరు?.వాళ్లకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అందించి సబ్సిడీలు ఇచ్చింది నిజం కాదా?. మీకు నిజంగా దేశభక్తి ఉంటే అక్రమంగా ఉంటున్న రోహింగ్యాలను, విదేశీయుల్ని బయటకు పంపే దమ్ముందా అని ప్రశ్నించారు.ఎన్నాళ్లు బతికామన్నది కాదు.... బతికినన్నాళ్లు ఏం చేశామన్నదే ముఖ్యమన్నారు.భారత్ ఉఫ్ మని ఊదితే పాకిస్తాన్ ఖతమైపోతది,యుద్ధం ఆగిపోలేదన్నారు. కొంచెం వర్షం పడగానే మనం తడవకుండా దాచుకుంటాం, కానీ సరిహద్దుల్లో మంచు, వాన, ఎండ, చలికి వెరవకుండా పోరాడుతున్న సైనికులకు హ్యాట్సాఫ్ చెబుతున్ననాని అన్నారు.హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న కుహనా లౌకిక వాదులకు వార్నింగ్ ఇవ్వడానికే హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.గడప లోపలే కులం... గడప దాటితే మనమంతా హిందువులమన్నారు. దీనికి నిదర్శనమే ఏక్తా యాత్ర,భారీ వర్షాన్ని లెక్క చేయకుండా తరలివచ్చిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఆపరేషన్ సింధూర్ లో మహిళా సైనికుల చూపిన వీరోచిత పోరాటాలు భేష్ అని అన్నారు. భారత సైన్యానికి సంఘీభావంగా, నరేంద్రమోదీకి మద్దతుగా హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని కొనసాగిద్దామని అన్నారు..



## జమ్మికుంట తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నల్ల వెంకట్ రెడ్డి

<u>జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:</u>

జమ్మికుంట తహశీల్దార్ గా నల్ల వెంకట్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేట నుండి బదిలీ పై వచ్చిన వెంకట్ రెడ్డి కి కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. సమస్యల పరిష్కారం కోసం కార్యాలయమునకు వచ్చే వారికి సత్వర న్యాయం అందించి వారికి అండగా నిలవాలని సిబ్బందికి తహశీల్దార్ సూచించారు.



**-- సన్మానం....**

జమ్మికుంట నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన నల్ల వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, జమ్మికుంట తాజా, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, పానుగంటి సారంగం, మేడిపల్లి రవీందర్, దేశిని రాధా సదానందం, గుల్లి పూలమ్మ మొగిలి, బిట్ల కళావతి మోహన్, రావికంటి రాజ్ కుమార్, పిట్టల శ్వేత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద హనుమాన్ జయంతికి తరలివెళ్లిన స్వాములు

<u>వీణవంక, ప్రభాత వార్త:</u>

వీణవంక మండలం నర్సింగాపూర్ నుండి 40 మంది హనుమాన్ స్వాములు 41 రోజులు భక్తి శ్రద్ధలతో హనుమాన్ పూజలను పూర్తిచేసుకొని గురువారం జరిగే పెద్ద హనుమాన్ జయంతికి భక్తి పాటలతో వూరేగింపు కొండగట్టు కు బయలు దేరగా మహిళలు హారతులతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో భక్తాంజనేయ స్వామి కమిటి సభ్యులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, అర్చకులు రవీంద్ర చారి, అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, వీరా రెడ్డి, గురువయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

-- వేలం పాటలో కలశం దక్కించుకున్న సమ్మిరెడ్డి...

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో కలశం వేలం పాట వేయగా గూటం ఆలియా సమ్మిరెడ్డి దంపతులు రూ. 25 వేలకు దక్కించుకున్నారు. అంతే కాకుండా స్వాముల బిక్ష కోసం మరో ఐదు వేలు అందజేశారు.



## తాటి ముంజలు ఆరోగ్యానికి మేలు

**-- పోషక విలువలు అధికం, శరీరానికి చలువ**

<u>జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:</u>

వేసవి అంటే భగభగ మండే ఎండతో పాటు అనేక ప్రత్యేక రుచులను అందించే సీజనల్ పండ్లను తీసుకొస్తుంది. ఇందులో ప్రధానంగా మామిడిపండ్లతో పాటు వేసవిలో చల్లని ఉపశమనం ఇచ్చే తాటి ముంజలు మొదటి వరుసలో ఉంటాయి. కేవలం వేసవిలో లభించే ఈ తాటి ముంజలను చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ఇష్టంగా తింటారు. జమ్మికుంట ఉమ్మడి మండలంలోని గ్రామాలలో ప్రతి దినం దినచర్యగా 1200 మంది కల్లు గీత కార్మికులు మండలంలో ప్రతిరోజు తాటి చెట్లను ఎక్కి కల్లు గీసి గౌడ కార్మికులు తమ జీవనోపాధి పొందుతుంటారు. గత 4 సంవత్సరాల నుండి స్థానిక ప్లై ఓవర్ బ్రిడ్జి క్రింద కొందరు గీత కార్మికులు తాటి ముంజలను అమ్ముతున్నారు.

**-- తాటి ముంజ....**

సీజనల్ ఫ్రూట్, ఇది శరీరంలో టాక్సిన్స్ వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇది శరీరం యొక్క సహజ ఉష్ణోగ్రతను నియంత్రించడానికి ఉపయోగపడుతుంది. తాటి ముంజలు శరీరానికి కావలసిన ఏ, బి, సి విటమిన్లు, ఐరన్ ,జింకు, ఫాస్పరస్, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయి. వీటిలో అధిక మొత్తంలో నీరు ఉండటం వలన శరీర బరువు తగ్గించడంలో ఎంతో ఉపయోగపడతాయి. తాటి ముంజలు వేసవి వేడిని తగ్గించి శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను నియంత్రించి, బరువులు తగ్గించడంలో సహాయపడతాయి. మలబద్ధకం, విరోచనాల సమస్యలకు ఇది నివారనిగా పనిచేస్తుంది. డీహైడ్రేషన్ కు గురైన వారు ముంజలు తింటే దాహం తీరి, ఉపశమనము లభిస్తుంది. రక్తహీనత ఉన్నవారు ముంజలు తింటే మంచి ఫలితాలు ఉంటాయి.

**-- తాటి ముంజలు శరీరానికి చాలా మంచివి...**

**-- జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పారుపెల్లి శ్రీకాంత్ రెడ్డి...**

ప్రతి సంవత్సరం వేసవి కాలంలో తాటి చెట్ల నుండి ప్రకృతి పరంగా, సాంప్రదాయపరంగా వస్తున్న ముంజ కాయలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పారుపెల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇందులో సూక్ష్మ పోషకాలు ఉంటాయని, వడదెబ్బకు గురైన వారికి ఎంతో మేలు చేస్తుందని, శరీరానికి మంచి చలవనిస్తుందని అన్నారు.



# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

ముందస్తు వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల కారణంగా ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.లోతట్టు ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నాలాల్లో పేరుకుపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి డ్రైనేజీ నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరిన, పాత ఇండ్లు వర్షాలకు నాని కూలిపోయే అవకాశం ఉన్నందున అక్కడ నివసించే వారిని ఖాళీ చేయవలసిందిగా సూచించాలని తెలిపారు. ఐరన్ విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లు ట్రాన్స్ఫార్మర్ల వల్ల జరిగే ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను పూడ్చాలని రోడ్లు భవనాల శాఖ అధికారులకు సూచించారు. మున్సిపల్ శాఖలోని డిఆర్ఎఫ్ టీం అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ పొందిన వాలంటీర్లను వినియోగించుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధం మెరుగుపరచాలని అన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

దళితుల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన ఎం.భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను గురువారం కరీంనగర్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ మాతా శిశు సంరక్షణ కేంద్రం వద్దగల భాగ్యరెడ్డి వర్మ విగ్రహానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి, దళిత మహిళల విద్య, అభివృద్ధి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. భాగ్యరెడ్డి వర్మ 19061933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారని కొనియాడారు. భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహనీయులను గౌరవించుకోవడంతో పాటు వారి స్ఫూర్తితో సమాజ హితం కోసం ముందుకు సాగేందుకు ఈ వేడుకలు దోహదపడతాయన్నారు. భాగ్యరెడ్డి వర్మ అడుగుజాడల్లో నడుస్తూ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత వేసవి క్రీడా శిక్షణను సందర్శించిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేస్కుంటున్నారని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు.కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో క్రీడా శాఖ సహాకారంతో నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ ను గురువారం కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సందర్శించారు.క్రీడా శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, నగరపాలక సంస్థ అధికారులతో కలిసి క్యాంపులో శిక్షణ ఇస్తున్న పలు క్రీడలను పరిశీలించారు.పలు క్రీడల్లో శిక్షణ ఇస్తున్న తీరును విద్యార్థిని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పౌష్టికాహారంగా పాలు, గుడ్డు, అరటి పండ్ల పంపిణీని పరిశీలించారు. పౌష్టికాహారం సరిగా అందుతుందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పలు క్రీడల శిక్షణ లో నేర్చుకున్న మెలకువల తీరు పై విద్యార్థులను ఆరా తీశారు. క్రికెట్ తో పాటు పలు క్రీడలకు సంబంధించిన ఆట పరికరాలను కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తన చేతుల మీదుగా కోచ్ లకు అందజేశారు.అనంతరం సమ్మర్ క్యాంపును సక్రమంగా నిర్వహణ చేయాలని ఎలాంటి లోటు పాటు జరగకుండ చర్యలు తీస్కోవాలని,విద్యార్థులకు సరిపడా పౌష్టికాహారం అందించాలని నగరపాలక సంస్థ అదికారులకు ఆదేశాలు జారీ చేశారు.



## వార్తకు స్పందన
## చెట్ల తొలగింపుపై అటవీ శాఖ అధికారుల విచారణ

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండల పరిషత్ ఆవరణంలో అనుమతులు లేకుండా, వాల్టా చట్టం కు వ్యతిరేకంగా చెట్లు నరికివేసిన, తొలగించిన ఘటనకు సంబంధించి గురువారం రోజున "అధికారులారా వాల్టా అనుమతి తుంగలోకేనా??" అనే శీర్షికన వార్త దిన పత్రికలో వచ్చిన కథనానికి స్పందించిన అటవీ శాఖ అధికారులు గురువారం రోజున మండల పరిషత్ కు విచారణ నిమిత్తం వచ్చారు. ఇందులో మొత్తం అయిదు చెట్లు తొలగించారని, 03 నీలగిరి, 02 వేప చెట్లు తొలగించినట్లు నిర్ధారణ అయిందన్నారు. చెట్ల కొలతల అనంతరం వాల్టా ఆక్ట్ 2022, సెక్షన్ 25,25,26/2 ప్రకారం జరిమాన వేయడం జరుగుతుందని ఎస్ కే సమీనా పర్వీన్, బీట్ ఆఫీసర్ తిమ్మాపూర్ గారు తెలిపారు. వీరు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా చెట్లను కొట్టడం నేరమని, అటవీ శాఖ పర్మిషన్ తీసుకున్న తరువాత మాత్రమే చెట్లను తొలగించాలన్నారు. నేటి వివారణ నివేదిక రిపోర్ట్ ను మా ఉన్నత అటవీ శాఖ అధికారులకు అందజేసిన అనంతరం చర్యలు తీసుకోబడతాయని బీట్ ఆఫీసర్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృత్తం అయితే చట్టపరమైన ఫైన్లు విధించ బడతాయన్నారు. ఒక్కోసారి ఫైన్ తో బాటు చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయన్నారు.



# కరీంనగర్ వార్త

## హిందూ ఏక్తా యాత్రకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు...

మానకొండూర్,ప్రభాతవార్త :

హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలో గురువారం నిర్వహించిన హిందూ ఏక్త యాత్ర కు పార్టీ ఆదేశాల మేరకు మానకొండూరు మండల బిజెపి అధ్యక్షుడు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు, హిందూ ఏక్త యాత్రకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ గత 12 ఏళ్లుగా హిందూ ఏక్తా యాత్ర నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. మండల కేంద్రంలోని చెరువు కట్ట సమీపం నుండి కరీంనగర్ పట్టణం వరకు బిజెపి నేతలు ర్యాలీగా తరలి వెళ్లి యాత్రలో పాల్గొన్నట్లు తెలిపారు. ముందుగా మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్ళినారు.



## నేడు అయిదు గ్రామాలకు యువ వికాసం ఇంటర్వ్యూలుఎంపీడీఓ బాసం మధుసూదన్

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండలం లో శుక్రవారం రోజున రాజీవ్ యువ వికాసం పథకానికి సంబందించి దరఖాస్తు చేసుకున్న అయిదు గ్రామాలకు సుందరగిరి, చిగురుమామిడి, బొమ్మనపల్లి, రేకొండ, ఇందుర్తి గ్రామాలకు చెందిన అర్జీదారులు ఉదయం 10.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయము, చిగురుమామిడి లో సంబంధిత పత్రములతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీఓ బాసం మధుసూదన్ కోరుతున్నారు. ముఖ్యముగా వ్యవసాయాధారిత పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులు భూ సంబంధ పాస్ బుక్ లు వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. వీటితో బాటు ఆధార్, కులం, ఆదాయం సర్టిఫికెట్, రేషన్ కార్డు కూడా తీసుకొని సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరుతున్నారు. నేటి అయిదు గ్రామాల నుండి సుమారు 1500 పై చిలుకు మంది అర్జీదారులు ఇంటర్వ్యూ కు హాజరు కావల్సి ఉన్నట్లు సమాచారం.

## గంగాధర క్షేత్రంలో ప్రత్యేక పూజలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ గంగాధర క్షేత్రంలో "సప్తమ వార్షికోత్సవం" సంధర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవచండి మహాయాగ సహిత శతరుద్రాభిషేక కార్యక్రమం చేశారు. ఈ సంధర్భంగా ఆలయాన్ని సుందరంగా తయారు చేయారు. స్పటిక లింగానికి అభిషేకం నిర్వహించారు.వినాయకుడికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శతరుద్రాభిషేకంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మూగు నాగరాజు శర్మ, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.



## కళాధర్‌రాజుకు కన్నీటి విడ్కోలు..

### అంతిమయాత్రలో పాల్గొన్న.. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు.. పాడేమోసిన ప్రభు..

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

సృష్టిలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను, విద్య నేర్పిన గురువులను ఎన్నటికి మర్చిపోరాదని, సృష్టి ధర్మం మనకు తెలియజేస్తుంది. 35సంవత్సరాల పాటు ఒక జాతీయ క్రీడాకారునిగా రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా వేలాది మంది విద్యార్థినీ, విద్యార్థులకు, వ్యాయామ విద్యలో ఉన్నతమైన శిక్షణ ఇచ్చి, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా, రాష్ట్ర పోలీస్ శాఖకు వందలాది మంది క్రీడాకారులను కానిస్టేబుల్‌గా, సబ్ ఇన్‌స్పెక్టర్‌లుగా అందజేసిన ఫిజికల్ డైరెక్టర్ ఎర్రంరాజు కళాధర్‌రాజు స్వగ్రామం హుజురాబాద్ మండలం చెల్పూర్‌లో అంత్యక్రియలు జరుగగా, రాష్ట్ర నలుమూలాల నుండి వందలాదిగా క్రీడాకారులు తరలివచ్చారు. అంతర్జాతీయ క్రీడాకారులు అంబాల ప్రభు, రాజబాబు, ఒజ్జ రాజు, మార్కొండేయలు కళాధర్ రాజు అంతిమ యాత్రలో పాడేమోసి, గురువు ఋణం తీర్చుకున్నారు. అంతకుముందే హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు, ఫిజికల్ డైరెక్టర్లు కళాధర్ రాజు స్వగృహానికి చేరుకుని ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. కళాధర్ రాజు ఉదయం 6గంటల నుండి రాత్రి 7గంటల వరకు పాఠశాల, కళాశాలల మైదానాలలో విద్యార్థి, విద్యార్థులను విద్యతో పాటు మనిషి ఆర్యోగంగా, క్రమశిక్షణగా ఉండాలంటే ప్రతి వ్యక్తికి శారీరక శ్రమతో ఆరోగ్యం కుదుటపడుతుందని, విద్యార్థులకు అభిరుచి ఉన్న క్రీడలలో కబడ్డీ, కోకో, వాలిబాల్, వివిధ రకాల అథ్లెటిక్స్‌తో పాటు క్రికెట్ క్రీడలో ఎంతో మందిని తీర్చిదిద్దిన కళాధర్ రాజును విద్యార్థులు నేషనల్ సర్టిఫికెట్స్ పొంది అనేక ప్రభుత్వ శాఖలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్న వారు కళాధర్ రాజు మృత్యువార్త విని చివరి సారిగా వచ్చి కన్నీంటి పర్యాంతమయ్యారు. అంతర్జాతీయ క్రీడాకారుడు అంబాల ప్రభు, ఒజ్జ రాజులు మాట్లాడుతూ గురుదేవులు కళాధర్ రాజు చూపిన మార్గం తమకు ఈరోజు ఉపాధి మార్గంలో నిలిపిందని, ఆయన చేసిన మేలు నేటి యువతరానికి చిరస్మరణీయమన్నారు. ఒక ప్రభుత్వ వ్యాయామ ఉపాద్యాయుడు పాఠశాలలో 8గంటలు మాత్రమే పనిచేస్తాడు. కళాధర్ రాజు చివరి వరకు రోజుకు 12గంటలు మైదానంలో క్రీడలు, అభిరుచి ఉన్న విద్యార్థులకు ఆ క్రీడలో శిక్షణ ఇవ్వడం దినచర్యలో భాగంగా చేసుకున్నాడు. అలాంటి కళాధర్ రాజు ప్రమాదవశాత్తు మృత్యువాత పడడం క్రీడాలోకానికి తీరని లోటని ప్రభు, రాజులు కన్నీంటి పర్యాంతమయ్యారు. నాలుగు గంటల పాటు సాగిన అంతిమ యాత్రలో వందలాది మంది క్రీడ అభిమానులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పోలీస్ శాఖలో పనిచేస్తున్న వారు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు. ఈ అంతిమ యాత్రలో ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మాజీ సర్పంచులు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పంజాల వెంకన్న గౌడ్, సంపత్, అశోక్‌కుమార్, సుభాష్‌రెడ్డి, భిక్షపతి, శ్రీనివాస్, రఘు, మాదవరెడ్డి, విక్రమ్, రాష్ట్ర కళాకారుడు యండి రహీం, కొన్ని రాజిరెడ్డి, రాజేంద్రప్రసాద్, చిట్టి, యాదయ్య, (నిమ్స్) నిజాం ఇన్స్యూటూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ బంగారి ఉమేష్, డాక్టర్ పి రాజన్న, వల్బాపూర్ కుమార్, అడ్తిదారుల సంఘం అధ్యక్షులు ఎగిత అశోక్‌లతో పాటు వందలాది మంది అంతిమయాత్రలో పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఎసిపిగా పదవి బాధ్యతలు చేపట్టిన మాధవి..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజనల్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్‌గా గురువారం వి మాధవి కెసి క్యాంపులోని తన కార్యాలయంలో ఎసిపిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ స్థానంలో నిన్నటి వరకు ఎసిపిగా పనిచేసిన సిహెచ్ శ్రీనివాస్‌జీ బదిలీ అయిపోగా, ఆ స్థానంలో మాదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎసిపి కార్యాలయ సిబ్బందితో పాటు హుజురాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, జమ్మికుంట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణగౌడ్, ఇతర పోలీస్ సిబ్బంది ఎసిపి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎసిపి వాసంశెట్టి మాధవి మాట్లాడుతూ హుజురాబాద్ సబ్ డివిజన్‌పై తనకు అవగాహన ఉందని, గతంలో పనిచేసిన అనుభవంతో అన్ని వర్గాల ప్రజలతో, రాజకీయ పార్టీలతో, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయంగా ఉంటూ అందరి సహాకారంతో శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు భద్రతగా, భరోసాగా నిలుస్తామని ఎసిపి మాధవి స్పష్టం చేసారు. సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడ మత్తు పదార్థాలు గంజాయి, డ్రగ్స్ వంటి నీలి నీడ ఛాయలు ఎక్కడ కనిపించిన ఉక్కుపాదం అనిచివేస్తామన్నారు. దొంగతనాలు ఎక్కడ జరగకుండా ప్రజల సహాకారంతో ఫ్రెండ్లీ పోలీస్‌కు మొదటి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ సహాకారం కావాలన్న నేరుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కలవాలని, తన అవసరమని భావిస్తే, నేరుగా ఎసిపి కార్యాలయానికి రావచ్చని ఎసిపి మాధవి పేర్కొన్నారు.



## మున్సిపాలిటీలో ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ ఆధ్వర్యంలో దళిత వైతాళికుడిగా పేరుగాంచిన గొప్ప సంఘసంస్కర్త భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల ఆధేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కమీషనర్ మహ్మద్ అయాజ్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం స్వాతంత్ర్యం రాకపూర్వం నుండే 1906 నుండి 1930 వరకు భాగ్యరెడ్డి వర్మ అనేక సంఘ సంస్కరణలు చేపట్టి, నిమ్మవర్గాలకు అండగా నిలిచి ఆంధ్ర సభ అనే సంస్థను స్థాపించి 23 దళిత మహిళ హాస్టల్ (వసతి గృహం)లను ఆనాడు ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన చేసిన కృషి నేటి తరాలకు అదర్శనమని కమీషనర్ అయాజ్ అన్నారు. అందులో భాగంగానే దళిత వర్గాల అభ్యున్నతికి సాంఘీక సంక్షేమ కార్యక్రమాలు, దళిత మహిళల అభ్యున్నతికి ఆయన ఎంతగానో అటుపోట్లకు ఓర్చి కృషి చేసారని కమీషనర్ గుర్తు చేసారు. నేటి యువతరం ఆ మహానీయుడు చూపిన బాటలో నడిచి సమసమాజ స్థాపనకు కృషి చేయలని కమీషనర్ అయాజ్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నరేష్, వికాస్, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, టిపిబిఓ దీపిక, ఎస్ఐ మహేష్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు కుమార్, మొగిలయ్య, యండి పాషా, రాజేందర్‌లతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.




## హుజురాబాద్ ఎసిపిని సన్మానించిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్ అసిస్టెంట్ పోలీస్ కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన వాసంశెట్టి మాధవిని గురువారం సాయంత్రం జమ్మికుంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటి, మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారపెల్లి భిక్షపతి, మేడిపల్లి రవీందర్, పొనగంటి సారంగం, దేశిని రాధ సదానందంలు ఎసిపికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జమ్మికుంట ప్రాంతం నుండి శాంతి భద్రతల విషయంలో ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా సంపూర్ణ సహాకారం అందిస్తామని సీనియర్ నాయకులు దేశిని కోటి ఎసిపి మాధవికి హామీ ఇచ్చారు. మాదక ద్రవ్య నివారణకు పోలీస్ యంత్రాంగానికి తమ వంతుగా పూర్తి సహాకారం అందిస్తామని వారు పేర్కొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్, జమ్మికుంటలో భక్తిశ్రద్ధలతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో గురువారం దైవాంశ సంబుదుడు శ్రీ ఆంజనేయస్వామి పెద్ద జయంతి సందర్బంగా గ్రామాలు, పట్టణాలలో ఆంజనేయస్వామి ఆలయాలు సిందూర తిలకాలతో, జెండాలతో శోభయమానంగా వెల్లివిరిసాయి. గత 41 రోజులుగా ఆంజనేయాస్వామి దీక్షలు తీసుకున్న స్వాములు ఎక్కడ చూసిన ఆంజనేయాస్వామి ఆలయాల వద్ద ఇరుముల్లు వేసుకుని, కొండగట్టుకు, ఇల్లందకుంట సీతరామచంద్రస్వామి ఆలయానికి, భద్రాద్రి సీతరామచ ంద్రస్వామి ఆలయానికి బయలుదేరడం కనిపించాయి. ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ విగ్రహాలకు పంచవిధ అభిషేకాలు నిర్వహించి, సిందూరం దిద్ది, తమలపాకులు అద్ది, హనుమంతుని విగ్రహాలకు పూలమాలలు మినప వడలతో చేసిన మాలలను స్వామి వారికి అలంకరించి ఆయా ఆలయాలలో బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజురాబాద్ అభయాంజనేయస్వామి ఆలయం, రంగనాయకుల గుట్ట వద్ద ఉన్న ఆలయం, చెల్పూర్ గ్రామంలోని ఆంజనేయాస్వామి ఆలయం, జమ్మికుంటలోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, కమలాపూర్, వీణవంక ఆంజనేయాస్వామి విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెల్పూర్ భక్తాంజనేయ స్వామి ఆలయం, జమ్మికుంట పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో బ్రాహ్మణులు సముద్రాల ప్రసాదచార్యులు, సముద్రాల కిశోరాచార్యులు, హరీష్ శర్మ, పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయంలో డింగరి హరికృష్ణమాచార్యులు ఆశేశంగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనేక ఆలయాలలో పెద్ద మొత్తంలో పులిహోర నిర్వహించి, మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడ చేసిన హుజురాబాద్ డివిజన్ పరిధిలో గ్రామాలు, పట్టణాలలో సిందూర వర్ణం జెండాలు చేతపట్టుకుని కొండగట్టుకు బయలుదేరిన దృశ్యాలు ఎంతగానో అనందపర్చాయి. ఆంజనేయస్వామి జన్మదినం సందర్భంగా భక్తులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయాల వద్ద మొక్కులు చెల్లించుకోవడానికి బారులు తీరారు. ఎక్కడ ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతియుత వాతవారణంలో జయంతి వేడుకులు జరిగాయి.





# ప్రజలను, ప్రజా నాయకులను బిజెపి సర్కార్ చంపడం ఆపాలి

**ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఆదానీ, అంబానీ, ఇతర విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీల ధనదాహం కోసం బిజెపి సర్కార్ ప్రజల ను, ప్రజానాయకులను చంపడం ఆపాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్ అన్నారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు 28 పైగా మంది మావోయిస్టులను హత్య చేసిన కేంద్ర ప్రభుత్వ ఫాసిస్టు చర్యలను ఖండించాలని అన్నారు. అడవుల్ని కార్పొరేట్లకు అప్పగించే లక్ష్యంతో మోడీ సర్కార్ తలపెట్టిన ఆపరేషన్ కగార్ హత్యాకాండకు తెగబడుతుందని ఆరోపిస్తూ వ్యతిరేకంగా గురువారం గోదావరిఖనిలో ప్రధాన చౌరస్తాలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఆపరేషన్ కగారు పేరుతో కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రలో భాగంగా బూటకపు ఎన్‌కౌంటర్లు చేస్తుందని, 2026 కల్లా మావోయిస్టు పార్టీని లేకుండా చేయాలనే లక్ష్యంతో మోడీ ప్రభుత్వం ఈ నరమేధానికి ఒడి కట్టిందని అన్నారు. బుధవారం బూటకపు ఎన్‌కౌంటర్లో అనేక మంది మావోయిస్టులు మృతి చెందారని, మృతులలో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతోపాటు 28 పైగా దళ సభ్యులు ఉన్నారని, ఇలా పోలీసు బలగాలు చుట్టుముట్టి కాల్చి చంపడం ఆనవాయితీగా మారిందన్నారు. ఇప్పటికే సంవత్సర కాలంలో 500 మందిని చంపేశారని, అందులో అమాయకులు, సాధారణ ఆదివాసులు కూడా ఉన్నారన్నారు. ఈ నరమేధం ఆపాలని, పౌర సమాజం కోరుతున్న దేశ పౌరుల మీద, ప్రజల తరుపున నిలబడే వారి మీద అంతర్గత యుద్ధం చేయడం బిజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం ఒక విధానంగా చేస్తుందని అన్నారు. పౌర సమాజ విజ్ఞప్తిని, శాంతియుత చర్చలకు సిద్ధం అన్న మావోయిస్టు పార్టీ ప్రతి పాదనను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఫాసిస్ట్ విధానాన్నే అమలు జరుపుతున్నదని, ఇప్పటికైనా మధ్య భారతంలో జరిగే నరమేధాన్ని ఆపాలని, రక్తపు మరకలతో పచ్చటి అడవిని, అదివాసి ప్రాంతాలను ధ్వంసం చేయవద్దని అన్నారు. ఆపరేషన్ కగార్‌ని వెంటనే నిలిపివేయాలని, సైనిక బలగాలని వెనక్కి రప్పించాలని, ప్రభుత్వం చేస్తున్న ఈ హత్యలపై సుప్రీంకోర్టుచే న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బూటకపు ఎన్‌కౌంటర్లో మరణించిన నంబాల కేశవరావు, మిగతా మావో యిస్టు పార్టీ సభ్యులకు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తరుపున జోహార్లు ప్రకటించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ నరమేధాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండిరచాలని కోరారు. ఈ నిరసనలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ, ప్రజాసంఘాల నాయకులు బి.అశోక్, చిలుక శంకర్, ఐ.రాజేశం, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య, పైడిపల్లి రమేష్, ఎడ్ల రవికుమార్, ఆర్.రాయమల్లు, పి.మొండయ్య, ఎన్సి.బాబు, బి.రాజనర్సు, ఐ.సాంబయ్య, ఎ.చంద్రయ్య, కే.సదానందం, ఖాన్‌పల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు

**రంగంపల్లిలోని సఖీ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా సేవలు



అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రంగంపల్లిలోని సఖీ సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, హింసకు గురవుతున్న మహిళలకు సఖీ సెంటర్ ద్వారా రిలీఫ్ రావాలని, ఇటువంటి కేసులపై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. సఖీ సెంటర్‌కు వచ్చిన మహిళల సమస్య పరిష్కారానికి కృషి చేసి వారిని రెగ్యులర్‌గా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు సఖీ సెంటర్‌కు వచ్చే బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్ అందించాలని, వివిధ కేసులలో అవసరమైన సందర్భంలో న్యాయ సలహా సైతం అందించాలని కలెక్టర్ సూచించారు. గోదావరిఖనిలో ఒక మహిళను, ఆమె పిల్లలను 3 సంవత్సరాల పాటు అక్రమంగా నిర్భంధించిన మేస్త్రీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గోదావరిఖని ఏసిపి ని ఆదేశించారు. ప్రస్తుతం ప్రతినెల దాదాపు 20 మంది మహిళలు సఖీ సెంటర్ ను ఆశ్రయిస్తున్నారని , గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ సఖీ సెంటర్ ద్వారా అందించే సేవల గురించి ప్రచారం కల్పించి, సఖీ సెంటర్‌కు వచ్చే బాధితుల సంఖ్య పెంచాలని కలెక్టర్ అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యం ప్రత్యేక జిఎం పర్సనల్‌ను నియమించాలి

**ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యల పరి ష్కారం, వారి సంక్షేమం కోసం ప్రత్యేక జిఎం పర్సనల్‌ను నియమిం చాలని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సింగరేణి సిఅండ్ఎండికి ఆయన లేఖ రాసి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత దేశంలో ఎక్కడ లేని విధంగా మొట్టమొదటి సారిగా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు రూ.5వేల లాభాల వాటా సింగరేణిలో ఇవ్వటం జరిగిందని, అలాగే ఒక్క రూపాయి ప్రీమియం లేకుండా రూ.40 లక్షల ప్రమాద బీమా వంటి పథకాలు ఉద్యోగులలో విశేషంగా ఆదరణ పొందినట్లు పేర్కొన్నారు. ఇవి సింగరేణి చరిత్రలోనే తొలి ప్రయోగాత్మక కార్యక్రమాలుగా నిలిచాయని తెలిపారు. అయితే, ఈ విభాగంలో దాదాపు 25 వేల మంది కార్మికులు ఉత్పత్తి, ఉత్పాదక, ఇతర విభాగాలలో పనిచేస్తున్నారని, వారి సమస్యలు, సంక్షేమాన్ని చూసుకునే ప్రత్యేక అధికారి లేకపోవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన తెలిపారు. కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికుల కోసం సంస్థ స్థాయిలో ఒక ప్రత్యేక జిఎం (పర్సనల్)ను నియమించడంతో పాటు, ప్రతి ఏరియాలో ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తే, ఉద్యోగుల సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయని తెలిపారు. అంతేగాక కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మెడికల్, క్యాంటీన్ సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని కూడా కోరారు. ఈ చర్యలు అమ్మలైతే కార్మికుల నిబద్ధత, ఉత్పాదకత పెరిగి సంస్థకు మేలుగా మారుతుందని తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న కోలేటి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీచెర్మన్ కోలేటి దామోదర్ దంపతులు గురువారం బ్రేక్ దర్శనంలో దర్శించుకున్నారు. తెలంగాణలోని ప్రజలందరూ వెంకటేశ్వర స్వామి కృప కటాక్షాలతో ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో తులతూగాలని, రంగాలలో తెలంగాణ ముందుండాలని వేడుకున్నారు.

## నిరుపేద యువతి వివాహానికి చేయూత

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ 8వ డివిజన్‌కు చెందిన తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేద యువతి తహేరా వివాహానికి వ్యాల్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ చేయూత అందించింది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఆదేశాలతో బిఆర్ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి.జాహిద్ పాషా ఆధ్వర్యంలో తాజా మాజీ కార్పొరేటర్ ఎన్వి.రమణారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు తస్నీం భాను చేతుల మీదుగా యువతి కుటుంబానికి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సున్నిబరేలివి ఆర్గనైజేషన్ అధ్యక్షులు అఫ్జల్ రజ్వి, షానవాజ్, రాజా, వంశీకృష్ణ, రొడ్డ సంపత్, గుండవేని సంతోష్ యాదవ్, సువర్ణ, నాగేశ్వర రావు, రాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు తాసిల్దారుగా యాకన్న

**ప్రభాత వార్త, ఎలిగేడు:**



ఎలిగేడు మండల తహసిల్దారుగా యాకన్న గురువారం బాధ్యతలు స్వీకరిం చారు ఎలిగేడు తహసిల్దారుగా పనిచేసిన బషీరుద్దీన్ సుల్తానా బాద్‌కు బదిలీ కాగా ఎలిగేడుకు యాకన్నను నియామకం చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలుంటే నేరుగా నా వద్దకే రావాలన్నారు మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు.

## వసూళ్లకు పాల్పడితే ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పదవ తరగతి తర్వాతపై చదువులకు వెళ్లే విద్యార్థులకు స్టడీ, బదిలీ, ఎస్ఎస్‌సి ఒరిజినల్ సర్టిఫికెట్స్ ఇచ్చే క్రమంలో, లేక ఫెయిర్ వెల్, ఫ్రెషర్స్ పార్టీలకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని రామగుండం మండల విద్యాధికారి గద్దం చంద్రయ్య ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇచ్చే బాధ్యత యాజమాన్యాలకు ఉందని, సర్టిఫికెట్స్ ఇష్యూ చేసే క్రమంలో ప్రైవేట్ పాఠశాలల యజమానులు అదనంగా డబ్బులు ఇవ్వమని తల్లిదండ్రులపై ఒత్తిడి చేసిన, వారి నుంచి ఫిర్యాదు వచ్చిన సదరు పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయంలో మిమ్ములను అదనపు డబ్బులు అడిగినా ఇస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని ఒత్తిడి చేసిన విద్యాశాఖ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

## పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలి

**కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి నియోజక వర్గ ప్రజలను చల్లంగా చూడాలని కొండగట్టు అంజన్నను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు వేడుకున్నారు. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా మల్యాల కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఎమ్మెల్యే విజయ రమణా రావు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే విజయ రమణా రావుని వేదమంత్రాలతో ఆశీర్వాదించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, దుగ్యాల సంతోష్ రావు, సుల్తానాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్, పొల్సాని సునీల్ రావు, పెద్దపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రకు తరలిన చొప్పదండి శ్రేణులు

చొప్పదండి ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న హిందూ ఏక్తా యాత్ర కు చొప్పదండి పట్టణ కేంద్రం నుండి భారీ సంఖ్యలో హిందూ బాండవులు తరలి వెళ్లినట్టు బిజెపి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ తెలిపారు. తరలి వెళ్ళిన వారిలోబిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మంచికట్ల మల్లేష్, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, కోటగిరి ప్రశాంత్, అర్థవెల్లి శ్రీనివాస్, దండే మహేష్, అనుమండ్ల కోటేష్, స్వర్గం కళ్యాణ్, చిల్ల మారుతి, ఎలిగేటి సుమన్, రాపెల్లి రంజిత్, చిల్ల వేణు, కొమ్మనవేని హరీష్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:

హనుమాన్ జయంతి సందర్భంగా చొప్పదండిలోని కోదండ రామాలయ



నిర్మాణానికి చొప్పదండికి చెందిన ప్రముఖ వ్యాపారవెత్తిలిగేటి సుధాకర్ చిన్న బాపు ఎలిగేటి శంకర్ హైదరాబాద్ వాస్తవ్యులు. చొప్పదండి రామాలయ నిర్మాణానికి మొదటి చందాదారుడు 50, 116/ రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఎలిగేటి శంకర్ వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఆ కోదండ రాముని ఆశీస్సులు ఉండలని ఆలయ ఆణువంశీక అర్చకులు ఆశీర్వచనలు అందజేసి అర్చన చేసి శాలువా తో సన్మానించిన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సింహాచలం జగన్మోహన్ స్వామి , సింహాచలం హరికృష్ణ సింహాచలం పాపయ్య సింహాచలం విశ్వమోహన్(కన్నయ్య) తదితరులు పాల్గొన్నారు.

## విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త:



చెక్ పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అన్నారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని మానాల క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టును ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భముగా పోలీస్ సిబ్బంది పలు సూచనలు చేసారు. వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని, ప్రతీ వాహనం వివరాలు ఉండాలని ఆదేశించారు. వచ్చే వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్న తీరు, రికార్డుల్లో నమోదు తదితర అంశాలపై ఏఎస్పీ ఆరా తీశారు.

## మానవత్వం చాటుకున్న తుడి లచ్చన్న

గంగాధర, ప్రభాతవార్త:



గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన క్రీడాకారుడు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్ దురదృష్ట వశాస్తూ శరీరంలో షుగర్ లెవెల్స్ ఎక్కువ అవడం వలన బాడీ ఆర్గాన్స్ దెబ్బతిని హాస్పటల్లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న టి ఎల్ యువసేన సభ్యులు సామాజికవేత్త తుడి లచ్చన్న దృష్టికి తీసుకు వెళ్ళగానే మానవత్వంతో స్పందించి వారి కుటుంబానికి హస్పటల్ ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దంనగేష్. పిట్టల మనోహర్. బైరి శ్రీనివాస్. రసూరి రవీందర్. పల్లె గంగరాజు, భీమ హరీష్. గుజేటి లక్ష్మీ ్మపతి. కొలెపాక వేణు. విజేందర్. తుడి శ్రీనివాస్ పాల్గొన్నారు

## కొండగట్టులో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


మల్యాల, ప్రభాతవార్త:



కొండగట్టు లో జరుగుతున్న హనుమాన్ జయంతి ఉత్స వాల సందర్భంగా స్వర్గీయ పొన్నం సత్య గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండ పైన వచ్చే భక్తులకు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని గురువారం చొప్పదండి ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ప్రారంభించారు, కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, నాయకులు దారం ఆదిరెడ్డి, శనిగరపు తిరుపతి రాజనర్సి ంగరావు ,కంచర్ల లక్ష ్మణాచారి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి , వెంకటేష్, కంటే అరుణ్, కిషన్ రెడ్డి, కటకం వినయ్ ,కొత్తపెల్లి బాబు పాల్గొన్నారు.

## జీలుగు విత్తనాల పంపిణీ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలో గురువారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి చేతుల మీదుగా జీలుగు విత్తనాల పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయడం కోసం 50 శాతం సబ్సిడీపై జీలుగు విత్తనాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట దిగుబడి అధికంగా వచ్చేటట్లు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రియదర్శిని, ఏఈవో జ్యోతి, నాయకులు ఎర్రం గంగనర్స య్య, పల్లి గంగాదర్, రైతులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ గురుకుల కాంట్రాక్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు బాకం సంతోష్, కొంకటి లింగమూర్తి, గంటే నాగరాజు, బాకం చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించి సమావేశం సందర్భంగా ఈ ఎన్నిక జరిగింది. పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా కలువల రామానుజన్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సెక్రెటరీగా నాగపురి శ్రీనివాస్, కోశాధికారిగా నాగపూరి మనోజ్, ఆర్గనైజేషన్ సెక్రటరీగా భాస్కర్, జనరల్ సెక్రెటరీగా కాశిపాక శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాకం సంతోష్, కొంకటి లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు నెలల నుండి బిల్లులు రాక గుత్తేదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తొందరగా బిల్లులు చెల్లించాలని కోరారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# చొప్పదండి వార్త



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గాండ్ల రవి అనారోగ్యముతో గత కొద్ది రోజుల క్రితంమృతిచెందగా మాజీ శాసనసభ్యులు సుంకేరవిశంకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్ మాచర్ల వినయ్ కుమార్ వెల్మ నాగిరెడ్డి గాండ్ల లక్ష ్మణ్ స్వామి రెడ్డి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## భాగ్యరెడ్డి సేవలు చిరస్మరణీయం

చొప్పదండి ప్రభాతవార్త:



దళిత వైతాళికుడిగా పేరుగాంచిన భాగ్యరెడ్డి వర్మ సేవలు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలుస్తాయని మున్సి పల్ కమిషనర్ నాగరాజు అన్నారు ఈ మేరకు మున్సి పల్ కార్యాలయంలో భాగ్యరెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మున్సి పల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ అకౌంటెంట్ నరేందర్ జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డిఅంజయ్య రాజయ్య బెల్ కలెక్టర్ రమాదేవి పలువురు వార్డు అధికారులు మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన దుర్గమ్మ ఆలయ కమిటీ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆలయానికి బోరు మంజూరు చేయాలని కోరగానే మంజూరు చేయించి బోరు వేయించారని అలాగే కరెంటు మోటార్ కావాలని కోరగానే తక్షణమే కరెంటు మోటార్ ఇచ్చారని తెలిపారు దానిని బోరుబావికించామని కమిటీ సభ్యులు తెలిపారు ఈ బోరుబావి వలన భక్తులకు అన్ని సౌకర్యాలు కలుగుతాయని తెలిపారు అడగగానే నిధులను మంజూరు చేసిన శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు అన్ని కుల సంఘాలు గ్రామస్తులుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు చీకట్లో లచ్చయ్య మల్లారెడ్డి వల్లాల కృష్ణ హరి క్యాతం పురుషోత్తం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మ గౌరవం పెంపోందించేలా సోంతింటి కల సాకారం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



ములవాడ రాజన్న ఆలయాన్ని ప్రణాళికా బద్దంగా విస్తరణ పనులు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద 484 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇండ్లు లేని నిరు పేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందని అన్నారు. గతంలో అనేకసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రాలేదని,రాబోయే 4 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 చోప్పున ఇందిరమ్మ ఇండ్ల ను ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ప్రాంతంలో వేయి కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. గతంలో పాలకులు వేములవాడ ఆలయానికి 100 కోట్లు విడుదల చేస్తామని మోసం చేశారని, నేడు ప్రజా ప్రభుత్వంలో వేములవాడ ఆలయ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.వర్షాకాలం ముగిసిన తర్వాత 3వ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తామని,గుడి చెరువు లో మురుగు నీరు కలవకుండా 9 కోట్ల ఖర్చు చేసి నివారణ చర్యలు చేపట్టామని అన్నారు. వేములవాడ ఆలయ విస్తరణకు పకడ్బందీగా చర్యలు చేపట్టామని,




ఆలయం మూసివేస్తామని అపోహలు సృష్టిస్తున్నారని, భక్తులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నిత్యం స్వామి వారికి నిత్యకృత్యం కైకంకర్యాలు జరుగుతాయని అన్నారు.గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం , 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు 2 లక్షల వరకు పంట రుణ మాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40!! డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల చేపట్టామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. 400 ఇట్లు నుంచి 600 ఫిట్ల లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా 5 లక్షల సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ దశలో 1లక్ష , గోడల దశలో 1లక్ష , స్లాబ్ దశలో 2లక్షలు ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు.ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండవ దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతి లో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల మంది యువతకు త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు సబ్సిడీ విడుదల చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి స్థాయి సహకారం అందిస్తామని, ప్రభుత్వం తరపున ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ భూమి లేని నిరు పేదలకు అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పూర్తి చేసి అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే తో కలిసి ప్రణాళికలు తయారు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం రాబోయే రోజుల్లో భూమి లేని నిరు పేదలకు ఇంటి పట్టాల పంపిణీ చర్యలు తీసుకుంటుందని అన్నారు.వేములవాడ పట్టణ పరిధిలో నేడు పంపిణీ చేసిన 484 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా ప్రారంభించాలని అన్నారు. ఇంటి నిర్మాణంలో పేదలకు పూర్తి సహకారం అందిస్తామని, పెట్టుబడి లేని పేదలకు లక్ష రూపాయలు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు వైస్ చైర్మన్ రాకేష్, సెస్ డైరెక్టర్ ఉమా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వార్త కథనానికి స్పందన

కొనరావుపేట, ప్రభాతవార్త:


వార్త
సర్వేయి చెరువు కట్టకు గండి



'సర్వేయి చెరువు కట్టకు గండి' అనే శీర్షికన 22.05.2025న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందన లభించింది. కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సర్వాయి కట్టకు గండి పడగా, ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. దీంతో వార్త జాతీయ పత్రికలో కథనం ప్రచూరించగా, నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ నీటి పారుదల ఉప విభాగం 3 కొనరావుపేట ఉప కార్య నిర్వహక ఇంజనీర్ స్పందించారు. నిజామాబాద్ సర్వాయి చెరువుకు వర్షపు నీటితో కట్టకోతకు గురైన విషయం తమ దృష్టికి వచ్చిందని, గ్రామ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి పూడ్చడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తూ, చెరువు కట్ట వాహనాల రాకపోకలకు ఉద్దేశించి నిర్మించింది కాదని, చెరువు కట్టపై వాహన ప్రయాణాలు ప్రమాదకరమని పేర్కొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

కొనరావుపేట, ప్రభాతవార్త:




క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని కరీంనగర్ సన్ రైజ్ ఆసుత్రి వైద్యులు సురేష్ అన్నారు. కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో కెపిఎల్ క్రికెట్ క్రీడలను ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫియర్స్ ఫైటర్ టీంకి డ్రెస్‌లు అందజేసి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. అంతేగాకుండా యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

## చౌడలమ్మ కల్యాణంలో ప్రభుత్వ విప్

కొనరావుపేట, ప్రభాతవార్త:

కొనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ చౌడలమ్మ కల్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా వేడుకున్నారు.






## వార్త కథనానికి స్పందన

### ఇందిరమ్మ గృహాలపై రీ సర్వే
### అనర్హులను జాబితా నుండి తొలగిస్తాం
### ఎంపీడీవో ప్రదీప్

చందుర్తి మే 22 ప్రభాతవార్త:



అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అనే వార్త కథనం వార్త దినపత్రిక కరీంనగర్ జిల్లా ఎడిషన్ లో ఈనెల 21వ తేదీన ప్రచురణ కాగా స్పందించిన అధికారులు ఇందిరమ్మ గృహాలపై రీ సర్వే చేపట్టారు, అనర్హులను జాబితా నుండి తొలగించారు, గత 5 రోజుల క్రితం చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చేతుల మీదుగా 503 మందికి గృహ నిర్మాణ పట్టాలను పంపిణీ చేశారు, ఈ గృహ నిర్మాణ పంపిణీలో కొన్ని గ్రామాల్లో అనర్హులకు ఇండ్లు మంజూరు కావడంతో మండల వ్యాప్తంగా చర్చ జరగగా దీనిపై ఈనెల 21వ తేదీన అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు అనే వార్త కథనం ప్రచరణ కావడంతో స్పందించిన జిల్లా యంత్రాంగం, చందుర్తి ఎంపీడీవో ప్రదీప్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు, మండలంలో రామన్నపేట, దేవుని తండా తోపాటు కొన్ని గ్రామాల్లో ఒకటి రెండు అనర్హులకు ఇందిరమ్మ గృహాలు వచ్చినట్లు తెలిసిందని పంచాయతీ కార్యదర్శులతో క్షేత్ర స్థాయిలో విచారణ చేపడుతున్నామని తెలిపారు, ఇందిరమ్మ కమిటీ సభ్యుల ద్వారా గృహాలు కేటాయించడంతో ఒకరిద్దరికీ గృహాలు ఉన్నవారికి ఇండ్లు వచ్చినట్టు తెలిసిందన్నారు, అనర్హులను తొలగించి పూర్తిస్థాయిలో నిరుపేదలకు, ఇండ్లు లేని వారికి న్యాయం చేస్తామన్నారు.

## హిందూ ఏక్తా యాత్రకు తరలిన బిజెపి నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త:



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన హిందూ ఏక్తా యాత్రకు చందుర్తి మండలం నుంచి పెద్ద సంఖ్యలో బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు,మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్య లో తరలి వెళ్లారు, నాయకులు మార్త సత్తయ్య, హన్మయ్య చారి తోపాటు పెద్ద ఎత్తున నాయకులు తరలి వెళ్లారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

చందుర్తి మే 22 ప్రభాతవార్త:

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఒగ్గు అఖిల కు మంజూరైన .. 36000/ రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును గురువారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య అందజేశారు, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చెలిమెడ లక్ష్మీనరసింహారావు సహకారంతో ఈ ఆర్థిక సహాయం మంజూరు అయిందన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మరాటి మల్లిక్, బైరగోని రమేష్, ఎండి ఇస్మాయిల్, ముత్యాల నరేష్, బండి శ్రావణ్ కుమార్, సంపునూరు మురళి, ఉప్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సన్మాన సభకు మంత్రి శ్రీధర్ బాబును ఆహ్వానించిన ఉద్యమకారులు

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెలమండలం తెలంగాణ రాష్ట్రమంత్రి ,మంథని శాసనసభ్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబును వారి స్వగ్రామం ధన్వాడలో మర్యాద పూర్వకంగా మంత్రుల్ని కలిసి శాలువాతో సన్మానించిన అనంతరం ఈ నెల 28న పెద్దపల్లిలో జరిగే సన్మాన సభకు ఆహ్వానించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఉదయం 10 గంటలకు తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం ఉందని కావున జిల్లాలోని ఉద్యమకారులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఐలయ్య యాదవ్ కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ , ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మరియు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు.జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారు.ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులఫోరం నాయకులు నూనెరాజేశం,బత్తుల శంకర్, గోగుల రాజిరెడ్డి,దామనదయ్య , కందుల సదాశివ , పుల్లూరి ప్రేమ సాగర్ , దాసరి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న స్పెషల్ బ్రాంచ్ ఎసిపి, ఇన్స్పెక్టర్‌లకు ఘన వీడ్కోలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమీషనరేట్ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఎసిపిగా సేవలందించిన ఏసీపీ రాఘవేంద్ర రావు హైదరాబాద్ సిటీ ఎస్ఆర్ నగర్ ఎసిపిగా, ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ అయ్యారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సిపి అంబర్ కిషోర్ వారికి శాలువా కప్పి, మెమోంటో అందజేసి విధుల పట్ల వారి యొక్క అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధతతో వారు నిర్వర్తించిన విధులను సిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఎఓ శ్రీనివాస్ తదితరులున్నారు.

# ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించిన నేత్ర దాత గోలి మొండయ్య

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెలమండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో పంపు ఆపరేటర్‌గా పని చేస్తున్న గోలిచంద్ర మోళితండ్రి సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనా రోగ్యంతో మృతి విషా దంలో కూడా తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, బిడ్డలు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ సహకరించిన కుటుంబాన్ని అభినం దించిన ఓదెల మాజీ గ్రామ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి మరణించిన దుఃఖంలో కూడా. .. ఇద్దరు అందులకు చూపును ప్రసాదించాలనే సామాజిక దృక్పథంతో.. తండ్రి నేత్రాలను దానం చేసిన కొడుకులు, కూతుర్లు పెద్దపల్లి జిల్లాలో పలువురికి ఆదర్శంగా నిలిచారు. గోదావరిఖని ఫైవింక్లైన్ ఏరియాలో నివాసం ఉంటున్న ముత్యాల కనకయ్య అలియాస్ మొండయ్య (82)కు భార్య లక్ష్మీ, కొడుకులు చంద్రమోళి, సంపత్, రాజన్న తోపాటు కూతుళ్లు సమ్మక్క, అనసూయ ఉన్నారు. తండ్రి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని ఓదెలలో ఫిట్టర్ గా పని చేస్తున్న మృతుని కుమారుడు చంద్రమోళికి, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి అవగాహన కల్పించారు. స్పందించిన చంద్రమోళి కుటుంబ సభ్యులతో మాట్లాడి తండ్రి కళ్లను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. గురువారం సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు.అలాగే రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాట్లాడుతూ... కనకయ్య మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా మరో ఇద్దరి దేహంలో ఈ లోకాన్ని చూస్తాయన్నారు. తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు, ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ అభినందన పత్రాన్ని మాజీ సర్పంచ్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్షులు పి.మల్లికార్జున్ తదితరులు అభినందించారు.

# నూతన తహసిల్దార్ గా ధీరజ్ కుమార్ బాధ్యతలు

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల నూతన తహసిల్దార్ గా కె ధీరజ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన సునీత బదిలీపై పాలకుర్తి మండలానికి వెళ్లగా ఎస్సీ కార్పొరేషన్ లో నయాబ్ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ధీరజ్ కుమార్ ను డిప్యూటేషన్ పై ఓదెల తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టినారు ఈ సందర్భంగా ధీరజ్ కుమార్ మాట్లాడుతూ ఓదెల మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని వారన్నారు.

# నిరుపేద డయాలసిస్ పేషంట్‌కు పెన్షన్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని 2చైతన్య కాలనీకి చెందిన నిరుపేద డయాలసిస్ పేషెంట్ మాజీ హోంగార్డ్ సుధాకర్‌కు నీడ ఆరోగ్య మస్తు పెన్షన్ 521 రూపాయలను గంగానగర్‌కు చెందిన దాత ముక్కెర గోవర్దన్ యాదవ్ తన జన్మదినం సందర్భంగా నీడ అధ్యక్షులు పల్లెర్ల రమేష్‌తో కలిసి గురువారం అందజేశారు. సుధాకర్ గత సంవత్సర కాలంగా డయాల సిస్‌తో బాధపడుతున్నాడని, గత మూడు నెలల క్రితం భార్య కూడా చనిపోయిందని, దీంతో కూతురే అన్ని తానె సేవలు అందిస్తుందని తెలిపారు. ఇక ముందు కూడా వీరి కుటుంబానికి ఆసరాగా ఉంటామని రమేష్ గౌడ్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం వడకాపూర్ గ్రామంలో గురువారం రోజున తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఆదేశానుసారంగా వడకాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దూళికట్ట పిఎసిఎస్ చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు పాల్గొని లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ వేణుగోపాల రావు మాట్లాడుతూ లబ్ధిదారులు ఎవరైతే మంజూరు పత్రాలు తీసుకున్నారో వారు 45 రోజులలో ఇంటి నిర్మాణ పనులు మొదలుపెట్టి తొందరగా పూర్తి చేయాలని తెలిపారు.ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణం తగ్గకుండా 600 చదరపు అడుగుల విస్తీర్ణం మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మాణం చేసుకోవాలని అన్నారు.నేటి రోజున వడకాపూర్ గ్రామంలో 45 మంది లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది.మిగతా రానివారు ఎవరైనా ఉంటే వారందరికీ కూడా శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి అందరికీ కూడా సొంతింటి కల సాకారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానని చైర్మన్ హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లారపు సంతోష్ కుమార్,ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్లు గుర్రం సంపత్,రేవెల్లి రాజేశం,రావుల రమాదేవి,కన్నం రామానారాయణ,పిఏసిఎస్ డైరెక్టర్ రేవెల్లి సమ్మయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ,కోరపు సంపత్,మొగురం రాజేందర్,అట్ల రాజు,తువ్వ కనకయ్య,వెల్పుల లింగయ్య,కనకట్ల లక్ష్మి,వెల్పుల గట్టయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి ఉత్పత్తులపై ప్రపంచ సుందరీమణులు ప్రశంసలు

ఇందిరా మహిళా శక్తి బజారులో సింగరేణి సేవా సమితి స్టాల్‌ను సందర్శించిన ప్రపంచ సుందరీమణులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



ప్రపంచ అందాల పోటీల ఇక్కడకు వచ్చి ప్రపంచ సుందరీమణులు గురువారం హైదరాబాద్‌లోని శిల్పారామాన్ని సందర్శించారు. అనంతరం పక్కనే ఉన్న ఇందిరా మహిళా శక్తి బజారును సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి స్వయం ఉత్పత్తిదారుల వస్తు విక్రయశాలను కూడా వారు సందర్శించారు. వివిధ ఏరియాల నుండి సింగరేణి సేవా సమితిలో శిక్షణ పొందిన మహిళలు తయారుచేసి విక్రయశాలలో ఉంచిన బ్యాగులు, చేతి పర్సులు, మగ్గం వర్క్ చేసిన దుస్తులను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విక్రయశాలలో ఉన్న స్వయం ఉత్పత్తి యూనిట్ల మహిళలతో ముచ్చటించి సెల్ఫీలు దిగారు. వివిధ ఉత్పత్తుల తయారీ గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు చక్కగా ఉన్నాయి అంటూ ప్రశంసలు కురిపించారు. ప్రపంచ స్థాయి సుందరీమణుల నుంచి ప్రశంసలు అందుకోవడం మాకు గర్వకారణమని సమితి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు సింగరేణి సేవా సమితి ద్వారా శిక్షణ ఇప్పించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించిన సింగరేణి యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి స్టాల్ ఏర్పాటుకు అవకాశం కల్పించిన సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ కు స్టాల్ లో ఉన్న సేవా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మారుమూల ప్రాంతంలో ఉన్న తమకు హైదరాబాద్లో స్టాల్ తో పాటు వసతి , రవాణా సదుపాయాన్ని కల్పించడమే కాకుండా ప్రపంచ సుందరీ మణుల ను ఇక్కడకు తీసుకొచ్చి తమ ఉత్పత్తులకు ప్రచారం కల్పించిన సెర్ప్ సీఈవో దివ్యా దేవరాజన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి

ఓదెల, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి సందర్భంగా ఓదెలలోని చీకటి తోట ఆంజనేయ స్వామి దేవాలయంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా హనుమాన్ ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో పాటు పోలోజు రమేష్ పెద్దపెల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బోడ కుంట నరేష్ బుద్దె రామస్వామి బుద్దే పోశెట్టి చింతం వెంకటస్వామి చింతం మొగిలి హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త:





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అనుబంధ ఆలయమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి మన్యసూక్త అభిషేకం, చోడ చోపచార పూజలు,నివేదన, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక హనుమాన్ భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. హనుమాన్ దీక్షాపరులు దీక్షలను విరమించారు. తదుపరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించు కున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ఆలయ ప్రాంగణమంతా హనుమాన్ భక్తులతో నిండిపోయింది. ఆలయానికి వచ్చిన భక్తులకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుణిశెట్టి అంజన్న మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉదయం నుండి రాత్రి వరకు దేవాలయంలో భక్తుల సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెక్కు రవీందర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల వద్ద బారులు తీరిన ప్రజలు

## రేషన్ కార్డుల కొరకు చిగురిస్తున్న ఆశలు

ఎండపల్లి-ప్రభాతవార్త:




మండలంలో రేషన్ కార్డులు దరఖాస్తు కొరకు మీసేవ కేంద్రాల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. కొత్తరేషన్ కార్డులకు మీసేవాలో దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. దీంతో చాలా మంది మీసేవా కేంద్రాల వద్ద బారులు తీరుతున్నారు. రద్దీ పెరగ డంతో సర్వర్లు మొరాయి స్తున్నా యని నిర్వాహకులు చెబుతున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ కోసం మీ సేవా కేంద్రాల నుంచి కూడా దరఖాస్తులను స్వీకరిస్తోంది. ఇప్పటికే ఈ సేవలు అందుబాటులోకి కూడా వచ్చాయి మీసేవా కేంద్రాల్లో రేషన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కావ టంతో ప్రజలు భారీగా తరలివ స్తున్నారు. దీంతో ఆయా కేంద్రాల వద్ద భారీగా రద్దీ నెలకొంది. ఉదయం నుంచే పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్న పరిస్థి తులు కనిపిస్తు న్నాయి. రేషన్ కార్డుల్లో మార్పులు,చేర్పులతో పాటు కొత్త కార్డుల కోసం పెద్ద సం ఖ్యలో అప్లికేషన్ చేసుకునేం దుకు తరలి వస్తున్నారు. దీంతో మీ సేవా కేంద్రాలన్నీ జనాలతో కిక్కి రిసిపోతు న్నాయి. రేషన్ కార్డుల కోసం భారీగా ప్రజలు తరలివ స్తుండటంతో మీసేవా సర్వర్లపై ప్రభావం పడుతోంది. కొన్నిచోట్ల సర్వర్లు కూడా మొరాయిస్తు న్నాయని నిర్వాహకులు చెబు తున్నారు. కాగా రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవడానికి మీసేవ నిర్వాహకులు కొందరు 50 100 తీసుకుంటుండగా ఒకరిద్దరు మీ సేవ నిర్వాహకులు మాత్రం 150 రూపాయల వరకు వసూల్ చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు,

### అధిక వసూళ్లపై అధికారులు మీసేవ కేంద్రాలపై నిఘా ఉంచాలి

ఇటీవల మీ సేవ కేంద్రం నిర్వా హకులు వివిధ ధృవీకరణ పత్రా లకు అధిక వసూ ళ్లపై ఆరోపణలు వినిపిస్తున్న వేళ,రేషన్ కార్డుల ఆన్లైన్ ప్రక్రియ నే అదు నుగా నిర్దేశిత రుసుము కన్నా అధికంగా వసూళ్లకు పాల్పడకుండా అధికా రులు మీ సేవా కేంద్రాలపై పర్య వేక్షణ ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వం నూత నంగా మంజూరు చేస్తున్న నూతన రేషన్ కార్డుల ప్రక్రియలో మీసే వ కేంద్రాలకు తాకిడి పెరిగి,సర్వర్ పై భారం పడి సర్వర్ సమస్య ఉన్నట్లయితే ప్రభు త్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరి ష్కారం దిశగా ప్రయత్నం చేస్తాం. మీసేవ కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడి నట్లుమా దృష్టికి వస్తే నిర్వాహ కులపై తగిన చర్యలు తీసుకుంటాం

# దేవాలయంలోనికి సమస్యలు పరిష్కరించాలంటూ ఈవోకు వినతిపత్రం

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో వివిధ సమస్యలతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వాటిని పరిష్కరించాలని కోరుతూ దేవస్థానం మాజీ చైర్మన్ ఇందారపు రామన్న ఆలయ ఈవో శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. గోదావరి నది నుండి పైపుల ద్వారా ఆలయంలోకి నీటిని సరఫరా చేస్తున్నారని, కలుషితమైన నీరు నది నుండి సరఫరా అవుతుండగాఅదే నీటిని భక్తులు వాడుతున్నారని, దాంతో వారికి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. తక్షణమే నీటి సరఫరా నిలుపుదల చేసి ప్రత్యామ్నాయ మార్గాన్ని చేపట్టాలని కోరారు. అలాగే దేవాలయం ముందు భిక్షాటన చేస్తున్న యాచకులలో కొందరు దేవాలయానికి వచ్చే భక్తులకు బొట్టు పెడుతూ డబ్బులుఅడుగుతున్నారని,ఇది సరైన సాంప్రదాయం కాదని వెంటనే వారిని నియంత్రించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆలయంలో కేవలం పండుగల సమయంలోనే మాత్రమే కాకుండా వేసవికాలం పూర్తయ్యే వరకు భక్తుల సౌకర్యం కోసం చలువ పందిళ్ళు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన సోలార్ ఫినిషింగ్ సిస్టం పాడైపోయిందని,వెంటనే మరమ్మతులు చేయిం చాలని కోరారు. దేవాలయం ముందు వాహనాలు నిలిపి ఉంచడంతో పార్కింగ్ సమస్య ఏర్పడుతుందని దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



## త్వరగా వరి ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం

### ఏఎంసి చైర్మన్ రాములు గౌడ్

ప్రభాతవార్త, పెగడపల్లి:

త్వరగా వరి ధాన్యం కొనుగోలును పూర్తి చేస్తామని, రైతులు ఎవరు ధైర్య పడవద్దని ఏం చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అన్నారు. మండలంలో దేవి కొండ, నంచర్ల గ్రామాలలో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను రాములు గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని సెంటర్లలో సుమారు 3 వేల నుండి 4 వేల క్వింటాళ్ల వరి ధాన్యం ఉందని, చివరి గింజ వరకు మరో రెండు రోజుల్లో తూకం వేయించి వెను వెంటనే మిల్లు లకు తరలించి కొను గోలు పూర్తి చేస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోగురి సతీష్ రెడ్డి, ఎడ్ల రాజయ్య, లైసెట్టి తిరుపతి ,సద్వాల శ్రీనివాస్, బొడ్డు మధుకర్, మందపల్లి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు



# ధర్మపురి వార్త

## రాజీవ్ యువ వికాసం పథకం ఎంపికకు నేటి నుండి ఇంటర్వ్యూలు

### -ఎంపిడిఓ యు. నరేష్ కుమార్

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా స్వయం ఉపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి యు నరేష్ కుమార్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23 నుండి 29 వరకు బ్యాంక్ లింకేజ్ పథకాలకు సంబం దించి ఇంటర్వ్యూల ను మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం (గ్రామ పంచాయతీ ) ఆవరణలో నిర్వహిస్తామని, 23 న మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ, ఈబిసి, మైనారిటీ, క్రిస్టియన్ లకు,ఎస్సీ కార్పొరేషన్ లకు సంబంధించి 26న రాజారాం పల్లి,సూరారం,ఉండేడ, ముంజంపల్లి, మారేడు పల్లి, శానబండ,వడకల్,పాత గూడూరు, గుల్లకోట, కొండాపూర్ గ్రామాలు,27న కొత్తపేట,అంబారీ పేట, చర్లపల్లి, గోడిసెలపేట,ఎండ పల్లి,బీసీ కార్పొరేషన్‌కు సంబంధించి 28 న రాజారాం పల్లి,సూరారం, ఉండేడ, ముంజంపల్లి,మారేడుపల్లి, శానబండ,వడకల్,పాత గూడూరు, గుల్లకోట,కొండాపూర్,29న కొత్తపేట, అంబారీపేట,చర్లపల్లి, గోడిసెలపేట, ఎండపల్లి గ్రామాల లబ్దిదారులకు నిర్వహిస్తామని,మండల వ్యాప్తంగా బీసీలు 939 ఎస్సీలు 66 ఎస్టీలు 9 ఈ బీసీలు 37 క్రిస్టియన్ మైనార్టీ 31 మొత్తంగా 1682 మంది లబ్దిదారులు ఇంటర్వ్యూకు హాజరుకానున్నారు,అలాగే లబ్దిదారులు వారి వెంట ఆన్లైన్ దరఖాస్తు ఫారం,ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు,బ్యాంక్ ఖాతా,పాన్ కార్డు, విద్యార్హతలు 2,ఫోటో లతో హాజరు కావాలని సూచించారు.

## బ్యాంక్ లో అదనపు కౌంటర్లు ఏర్పాటు చేయాలని వినతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు లో ఆదనంగా రెండు కౌంటర్లు ,అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఒరగంటి బార్గవరాం, జిల్లా అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి చెవులమద్ది హనుమన్న యూనియన్ బ్యాంక్ మేనేజర్ అవినాశ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు లో ఖాతాదారులకు సేవలందించడానికి సిబ్బంది లేకపోవడం వల్ల ఖాతాదారులు ఇబ్బంది పడుతున్నారని అదనంగా రెండు కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు ఖాతాదారులకు ఓచర్లు రాయడానికి ప్రత్యేకంగా వ్యక్తిని ఏర్పాటు చేయాలని ఖాతా బుక్కులు ప్రింట్ చేయడానికి ప్రింటర్లు ఏర్పాటు చేయాలని కోరారు ఆర్.బి.ఐ నిబంధనల ప్రకారం ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం లో కోరారు.

## ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 94.54 శాతం విద్యార్థులు హాజరు

### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో గురువారం జరిగిన ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు 94.54 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు 1124 మంది హాజరు కావాల్సి ఉండగా, 1063 మంది హాజరు కాగా, 61 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, 94.54 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం.. .

**-భారీ వర్షానికి కేంద్రాలలో తడిసిన వరి ధాన్యాలు**

**-కొనుగోలు కేంద్రల లోనే వరి ధాన్యాలు**

**-రైతుల కష్టం నీళ్ల పాలు... ఆందోళన చెందుతున్న రైతులు..**

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని గ్రామాలలో రెండు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలకు రైతులకు అపార నష్టం వాటిల్లింది. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం వర్షార్పణమైంది.బుధవారం నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో వడ్ల బీట్లలోని దాన్యం తడిసి ముద్దయింది. మండలంలోని కందనుకుంటా, రేకుల పల్లి,తాళ్ల ధర్మారం, మంగేళ గ్రామాలలో వరి ధాన్యం పూర్తిగా నీట మునిగి తడిసిపోయిందని రైతులు వాపోతున్నారు. రేకులపల్లి గ్రామంలో రైతులకు వరి ధాన్యం కంట వేయడానికి సరైన స్థలం వడ్లబీటీ లేకపోవడంతో అందుబాటులో ఉన్న అడవి ప్రదేశంలో పొలం భూములలో ఆరబెట్టడంతో ఆ ప్రదేశంలో లోతట్టు ప్రాంతంగా ఉండటంతో అకాల వర్షాలకు వరి ధాన్యం పూర్తిగా నీట మునిగిందని రైతులు తెలిపారు. భారీ వర్షా నికి తడిసిన వరి ధాన్యాలు ..మం డలంలో బుధ వారం నుండి కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు ఆందోళన చెందు తున్నారు. వరి కొనుగోలు కేంద్రాలలో దాన్యం కంట వేగవంతంగా జరగకపోవడం వలన రైతులు వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉండటంతో రైతులు దిగులు చెందుతున్నారు. గత రెండు రోజుల నుండి మబ్బులు కమ్ముకోని అకాల వర్షం కురుస్తుండటంతో ముందు జాగ్రత్తగా రైతులు తమ వరి ధాన్యంపై వారి వారి ధాన్యం తడవకుండా తాటి పాత్రులు వేసి ధాన్యాన్ని కాపాడు కుంటున్నారు. మండ లంలోని రెండు సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు ఏ గ్రామంలోనూ పూర్తిగా వరి ధాన్యం కొనుగోలు చేయలేదు. కొనుగోలు కేంద్రల లోనే వరి ధాన్యాలు. .మండలంలోని బీర్పూర్, కోల్వాయి సహకార సంఘాల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వరి ధాన్యం కొనుగోలు గ్రామాలలో వేగవంతంగా చేస్తున్న ప్పటికి పంట దిగుబడి ఎక్కువగా రావడంతో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండటంతో ఇప్పటివరకు గ్రామాలలో వరి ధాన్యం పూరి స్థాయిలో కొనుగోలు కాక చాలావరకు అలాగే మిగిలి ఉంది. ధాన్యం నిల్వలు పేరుకపోవడంతో బుధవారం నుండి కురుస్తున్న అకాల వర్షాలతో అన్ని గ్రామాలలో వరి ధాన్యం తడిసి ముద్దవుతుంది అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి ధాన్యంతో పాటు కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులు తూకం వేసిన సంచులు వర్షంతో తడిసిపోయాయి. రైతులు తీవ్ర ఇబ్బందులు పడి ధాన్యం రక్షణ కోసం ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే కురిసిన ఆకల వర్షాలతో కొన్నిచోట్ల రైతుల ధాన్యం నీట కొట్టుకపోయిందని కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన వాటిని వెంటనే లోడింగ్ చేపించి పంపించాలని రైతులు నిర్వాహకులు సహకార సంఘాలను కోరుతు న్నారు. ఆందోళన చెందుతున్న రైతులు.. దాన్యం కొనుగోలు వేగవంతం చేయాలంటున్నా





రైతులు... గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు వరి ధాన్యం కుప్పలను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రక్షణగా కాపాడటం కోసం తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఎంతటి ప్రయత్నం చేసిన ఎదురుగాలుల వలన వరద నీటి వలన దాన్యం కింది భాగంలో పూర్తిగా నీట మునుగుతుందని తెలుపుతున్నారు. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నామని ధాన్యం కొనుగోలును అన్ని గ్రామాలలో వేగవంతం చేయాలని కాంటవేసిన సంచులను వెంటవెంటనే తరలించాలని, కొనుగోలు కేంద్రాలకు సరిపడా లారీలను తెప్పించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే చాలా నష్టపోయామని అధికారులు నాయకులు సహకార సంఘాలు రైతుల బాధను అర్థం చేసుకొవలని అకాల వర్షాల వలన తమ కష్టం అంతా నీళ్ల పాలు అవుతుందని ఇప్పటికే చాలా నష్టపోయామని తడిసిన ధాన్యాన్ని చూసి కంటతడి పెడుతున్న రైతులు ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతూ సాధ్యమైనంత తొందరగా మిగిలిన ధాన్యాన్ని తరలించడానికి ఏర్పాట్లు వేగవంతం చేయాలని వేడుకుంటున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**బ్యాంకర్లతో డీసీసీ**

**డీఎల్ఆర్సి సమావేశం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డీఎల్ఆర్సి సమావేశం ద్వారా సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ 202425 లో జిల్లాలోని రైతు లకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ లక్ష్యానికి గాను 1358 కోట్ల పంపిణీ చేశామని, వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యం చేరుకున్నామని, ఇదే దిశగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎంఎస్ఎంఈలకు 2024-25లో 1364 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 951 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 5 వేల 844 స్వశక్తి సంఘాలకు 469 కోట్ల 37 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మహిళా సంఘాలకు రుణాల పంపిణీ పెంచాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న



వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. మరో 2 నెలలో వి హబ్ కూడా అందుబాటులో వస్తుందని, మహిళలు మరింత వ్యాపార రంగంలో ఎదిగేందుకు బ్యాంకుల కూడా ముందుకు రావాలని అన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్‌లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తుంది



**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి, ప్రభాతవార్త:

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురిలోని ఎంపీ డీవో కార్యాలయంలో గురువారం మండ లం లోని 54 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ పథకం లబ్ధిదా రులకు రూ.54 లక్షల విలువగల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని అన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తహసిల్దార్ సుమన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతోత్సవాలు

## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ వార్శికోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, మాజీ మంత్రి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి,అభయాంజనేయ స్వామి,మండలం లోని బీంరాజుపల్లి,ఆత్మకూర్ దమ్మన్నపేట ఆంజనేయ స్వామి ఆలయాల లో పంచామృతాలతో వేదమంత్రాల తో అభిషేకం,హోమం నిర్వహించారు భక్తులకు ఆలయ కమిటి ఆద్వర్యం లో అన్నప్రసాదం అందించారు. ఆత్మకూర్, దమ్మన్నపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం 16 వ వార్సి కోత్స వం సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజి మంత్రి జీవన్ రెడ్డి తో కలిసి వార్షికోత్స వ మహోత్స వం లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయ కమిటి ఆద్వర్యం లో అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.అనంతరం దమ్మన్నపేట నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు 15 లక్షలతో నిర్మాణం చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. కీ.శే పాదం పోషయ్య, వేంకటవ్వ స్మారకార్థం దమ్మన్నపేట లో నిర్వహించిన క్రికెట్ టోర్నీ బహుమతి ప్రధానోత్స వ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేశారు.ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు కాసారపు అరవింద్ గౌడ్, రేవెళ్ళ సత్యనారాయణ గౌడ్ రేవెళ్ళ లింగన్న, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడిపల్లి రమేష్,మదాసు రవి,మాజి ఉప సర్పంచ్ శివరాజం,బీంరాజుపల్లి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మెన కుమార్ వైస్ చైర్మన్ సింగారపు మహేష్, ప్రధాన కార్యదర్శి రేవెల్ల సాగర్, మాజీ ఉప సర్పంచ్ దూస రవి,ఆత్మకూర్ ఆలయ కమిటి చైర్మన్ జంగిలి తిరుపతి,ప్రధాన కార్యదర్శి పాదం నరేష్,వైస్ చైర్మన్ లు మామిడిపెల్లి రమేష్ ,అత్తెన శివయ్య,కోశాధికారి శివ శ్రీనివాస్,ప్రచార కార్యదర్శి వర్ధ మహేష్, కోమటెడ్డి తిరుపతి, సహాయ కార్యదర్శి జంగిలి మల్లేశం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ

# వంద శాతం సత్తా చాటాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

చిగురుమామిడి, ప్రభాతవార్త:

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలతో బాటు సింగిల్ విండో చైర్మన్ కూడా కాంగ్రెస్ పార్టీ సత్తా చాటి వంద శాతం గెలుపు సాధించాలని బీసీ సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం రోజున చిగురుమామిడి మండల కేంద్రం లో పార్టీ మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రేస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం లో ముఖ్య అతిథులు గా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో నష్ట పోయిన ప్రజలకు కాంగ్రేస్ పార్టీ అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను గడప గడపకు చేరవేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలన్నారు. పార్టీలో కష్టం చేసే, కష్ట పడే నాయకులను, కార్యకర్తలను గుర్తించి తగిన గుర్తింపు తో బాటు చక్కటి హోదా ను కల్పించడం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్, ఉచిత గృహ విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, భూ భారతి వంటి పథకాల అమలు కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మంత్రి అన్నారు. ఇందులో గ్రామ శాఖల అధ్యక్షులు, మండల శాఖ అధ్యక్షుల పోటీకి అన్ని వర్గాల నుండి దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు, నాయకులు గీకురు రవీందర్, చిటుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, పూల లచ్చిరెడ్డి, వంగ కనుకయ్య, పోలు స్వప్న, ఒరుగంటి భారతి దేవి, పూదరి వేణు, బోయిని వేణు గోపాల్, ఎండీ షాబుద్దీన్, కానవేణి శివకుమార్, అందె సురేష్, గజ్జెల రాములు, పొన్నం సంపత్, చిటుమల్ల శ్రీనివాస్, వంగర మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా కంభంపాటి ప్రసాద్

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండల ఆర్య వైశ్య సంఘం కొత్త అధ్యక్షుడిగా కంభంపాటి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని హనుమకొండ జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్ తెలిపారు. కమలాపూర్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన మండల ఆర్య వైశ్య మహాసభ సర్వసభ్య



సమావేశంలో సభ్యులు ప్రసాద్ ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీలో ప్రధాన కార్యదర్శిగా వెనిశెట్టి శివకుమార్, కోశాధికారిగా వెనిశెట్టి పున్నం చందర్, ఉపాధ్యక్షులుగా చకిలం దయాకర్, అయిత మధుకర్, వెన్నెట్టి కాంతినాథ్, యాంసాని శ్రీనివాస్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా దొడ్డ రమేష్, కొనిశెట్టి సురేష్, కల్లూరి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు తోట సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వెన్నెట్టి రఘు, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు తాటిపల్లి రాజన్న, ఇతర నాయకులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడు కంభంపాటి ప్రసాద్ మాట్లాడుతూ తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు, మండల ఆర్యవైశ్య సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తన రెండేళ్ల పదవి కాలంలో మండల ఆర్య వైశ్య కుటుంబ సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని ప్రకటించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### -- మహా అన్నదాన కార్యక్రమం

కమలాపూర్, ప్రభాత వార్త: కమలాపూర్ మండలంలో పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గూడూరు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా వేడుకలు జరిగాయి. అభిషేక పూజలు, స్వామికి అలంకరణ పూజలు చేశారు. ఆంజనేయ స్వామి మాలదారులు, దీక్ష విరమణ చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ అభయాంజనేయ స్వామి వారికి రుద్ర సూక్తము, మన్యసూక్తం పారాయణంతో చతుర్దశ ద్రవ్యాలు, బల పంచామృతాలతో స్వామి వారికి ఉదయం నుంచే విశేష అభిషేక పూజలతో పాటు అలంకరణ పూజలు నిర్వహించారు. ఇట్టి పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. అనంతరం మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. హిందూ బంధువులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగల్లో హనుమాన్ జయంతి కూడా ఒకటి. రామ భక్తుడ్ని మనసారా పూజిస్తే అన్ని రకాలుగా మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం.





## మండుటెండలో సైతం మత్తడి దూకుతున్న సుద్దాల చిన్నరాయన కుంట

కొనరావుపేట, ప్రభాతవార్త: కొనరావుపేట మండలంలోని చెన్నారాయన కుంట వేసవిలో మండుటెండల్లో సైతం నిండుకుండలా మారి మత్తడి దూకుతుంది. మండలంలోని మల్కపేట రిజర్వాయర్ నుంచి గత 15 రోజుల క్రితం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేసవిలో సాగు నీరు అందిచేందుకు నీటిని





కుడికల్వ ద్వారా విడుదల చేశారు. దీంతో నాగారం, సుద్దాల, మారుపాక చెరువుల్లోకి నీరు చేరి కలకలలాడుతున్నాయి. సుద్దాల చిన్నరాయుడు కుంట పూర్తిగా నిండి మత్తడి దూకుతుంది. కాగా నాగారం, మారుపాక చెరువులో నీరు నిండుకుండలా తలపిస్తున్నాయి. కాళేశ్వరం 9వ ప్యాకేజీ ఎత్తిపోతల పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన మల్కపేట రిజర్వాయర్‌లోకి మధ్య మానేరు నుంచి సొరంగం ద్వారా నీటిని నింపి కుడి కాలువ ద్వారా నీటి విడుదల చేయగా, పలు గ్రామాల చెరువులు నిండుతున్నాయి. దీంతో మండల ప్రజలకు రెండు పంటల సాగుకు నీరు అందుతుందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.





**రైతుల కల నెరవేరింది...**

– కాదాసు సుధాకర్, రైతు, సుద్దాల

ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రైతుల కల నెరవేరింది. మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో సుమారు పది గ్రామాలకు సాగు, తాగునీరు అందడం కాకుండా భూగర్భ జలాలు పైకి రానున్నాయి.

**ఏసంగి పంటకు డోకా ఉండది...**

**– సాసాల రాజిరెడ్డి, రైతు, మంగళపల్లె**

మల్కపేట రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో సంతోషంగా ఉంది. ఏసంగి పంటకు కూడా నీరు అందిస్తామని అధికారులు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలపడంతో సంతోషంగా ఉంది.

## అకాల వర్షంతో అనేక అవస్థలు

### రోడ్లపై నిలిచిన వరద నీరు

### కొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి వచ్చిన వరద నీరు

### అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: అకాల వర్షాలు రెండు రోజులు నుండి కురుస్తుండడంతో అనేక ప్రాంతాలలో వరద నీరు రోడ్లపై నిలవడంతో పాటు కొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి రావడం అంతేకాకుండా పలు ప్రాంతాలలో వారి ధాన్యం తడిసే ముద్దాయింది.జగిత్యాల జిల్లాలో రెండు రోజుల నుండి ఏడతెరవు లేకుండా కురుస్తున్న వర్షానికి పట్టణంతో పాటు గ్రామాలలో ప్రజలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.జగిత్యాల జిల్లాల్లో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపాలిటీ తో పాటు 20



మండలాలలో రెండు రోజులు నుండి వర్షం అధికంగా కురుస్తుంది.ఈ వర్షాలకు రోడ్లు జలమయం కావడంతో పాటు డ్రైనేజీలలో చెత్త పేరుకు పోవడంతో వరద నీరు అనేక ప్రాంతాలలో గ్రామాలలో ఇళ్లలోకి రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుజగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్, పోచమ్మవాడ, చిలుకవాడ, మహాలక్ష్మీ నగర్, దరుర్ క్యాంప్ ,హౌ సింగ్ బోర్డ్, జంబిగడే తాసిల్ చౌరస్తా ప్రాంతాల్లో ఉదయం నుండి కురు స్తున్న వర్షం, రోడ్లపై ప్రవహిస్తున్న వరద నీరు, టవర్ సర్కిల్, సారుగమ్మ వీధిలో వర్షం నీటి ప్రవాహం., ఇళ్లలోకి రావడం రోడ్డుపైన వరద నీరు పోవడంతో వాహనదారులకు పాదాచార్యులు ఇబ్బందులు పడ్డారు. ఇబ్ర హీంపట్నం మండలం గోధురూలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ గోపురానికి పిడుగు పడటంతో గోపురం స్వల్పంగా ధ్వంసం అయింది. అలాగ జిల్లాలో అధిక మొత్తంలో వరి ధాన్యం సాగు చేయగా ఎక్కువ శాతం దిగుబడి రావడంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు అమ్మ కాల కతీగ సుమారు 70శాతం కొనుగోలు జరగా గా 30 శాతం ధాన్యం కొను గోలు కేంద్రాలలో ఉండడంతో రెండు రోజుల నుండి అధిక వర్షాలతో



పలు ప్రాంతాలలో ధాన్యం తడిసి ముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. ఆ కాల వర్షాలు రెండు రోజులు నుండి కురవడంతో వృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డులో ద్వి చక్రవాహనంపై వస్తున్న ముకుంద రెడ్డి అనే వ్యక్తి అదుపుతప్పి కెనాల్ లో పడడంతో స్వల్ప గాయాలు కాగా ప్రాణనాష్టమేమి జరగలేదు. ఇంకో రెండు రోజులు వర్షాలు ఇలా నే కొడితే పాత ఇండ్లు గుడిసెలు కూలడంతో పాటు ధాన్యం కేంద్రాలలో ఉన్న వరి ధాన్యం మొలకలు వచ్చే ప్రమాదం ఉన్నదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు



## పాలన చేతకాక కాంగ్రెస్ నోటీసుల డ్రామా.

*ముస్తాబాద్ ప్రభాతవాముస్తాబాద్*

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో ప్రెస్ మీట్ ను నిర్వహించిన కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి. మాట్లాడుతూ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కేసీఆర్ కు నోటీసులు ఇచ్చి ప్రజల దృష్టిని మళ్లించి, పూట గడుపుకునే ప్రయత్నమే ఈ నోటీస్ డ్రామా.ఎడారిగా మారిన తెలంగాణ కోసం ఉద్యమించి ప్రజలందరినీ ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్రాన్ని సాధించి, సాధించుకున్న రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 10 ఏళ్ల పాలనను అద్భుతంగా అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిలో నిలిపిన మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే యావత్ తెలంగాణను అవమానించడమే తెలంగాణ రైతాంగం కొరకు చిరకాలం నిలుచుండే విధంగా 50 లక్షల ఎకరాల పంట పొలాలను కోటి ఎకరాలు పారే విధంగా తీర్చిదిద్ది తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కారణజన్ముడు కేసీఆర్ అని, కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న గొప్ప నాయకుడని, ఆయనతో పెట్టుకోవడం అంటే కొరివితో తల గోక్కోవడమేనని, ఇదంతా కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ అని ఆరోపించారు. ఈ నోటీసుల వల్ల ఏం ఒరిగేది లేదని, పోయేదేమి లేదని



అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం చేతగాక అనవసరమైన పాలిటిక్స్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలకు అన్ని తెలుసని ప్రజలు విజ్ఞులని, రేపు ఏ ఎన్నిక వచ్చిన ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పార్టీని ఎండగట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు మరో 20 సంవత్సరాలు అయినా ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేది లేదని, కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి తో సహా అందరికీ తెలిసిపోయిందని అందుకనే వచ్చినకాడికి దండుకొని బయటపడే ఆలోచనలో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి శేఖర్ చారి, మొలిగె మహేందర్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్రకు తరలిన నాయకులు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*


కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో గురువారము కరీంనగర్ జిల్లా కేంద్రంలో తలపెట్టిన హిందూ ఏక్తా యాత్రకు గంభీరావుపేట మండల బిజెపి నాయకులు తరలి వెళ్లారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన పలువురు నాయకులు తరలారు. దేశంలో హిందువులపై జరుగుతున్న దాడులను దృష్టిలో పెట్టుకొని బండి సంజయ్ గత కొద్ది సంవత్సరాల నుండి ప్రతి హనుమాన్ జయంతి రోజున ఉమ్మడి జిల్లా కేంద్రంలో హిందువుల ఐక్యత చాటి చెబుతూ పెద్ద ఎత్తున హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యాత్రలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ప్రజలే కాకుండా తెలంగాణ నలుమూలల నుండి పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొంటున్నట్లు వివరించారు.



తరలి వెళ్లే వారిలో మాజీ బిజెపి మండల అధ్యక్షుడు గంట అశోక్, బిజెపి నాయకులు డాక్టర్ సత్యనారాయణ, నాగరాజ్ గౌడ్, బుచ్చిబాబు, శ్రీనివాస్ లతోపాటు పెద్ద ఎత్తున మండలానికి చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



హనుమాన్ జయంతి వేడుకలు గంభీరావుపేట మండల కేంద్రంలో గురువారం ఘనంగా జరిగాయి. హనుమాన్ జయంతి పురస్కరించుకొని గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఆలయంలోని అంజనేయ స్వామికి పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలలో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భారీ వర్షానికి కూలిన దేవాలయ పైకప్పు

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

గురువారం కురిసిన భారీ వర్షానికి దేవాలయ పైకప్పు



కూలింది. మండలంలోని రేపాక గ్రామంలో శ్రీ నరసింహా స్వామి పురాతన దేవాలయం ఉంది. ఈదురు గాలులతో కురిసిన వర్ష భీభత్సానికి పై కప్పు కూలగా, ఆలయములో భక్తులు ఎవరు లేకపోవడముతో పెను ప్రమాదం తప్పినట్లు మాజీ ఎంపిటిసి క్యాతం సుమలత మల్లేశం, గ్రామస్తులు పేర్కొన్నారు. అంతే కాకుండా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అమ్మకానికి ఉన్న వరి ధాన్యం తడిసి ముద్దయింది. తూకంలో జాప్యం, రవాణాలో ఆలస్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం తేరు కోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

## ఘనంగా భాగ్యరెడ్డి జయంతి

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



దళితోద్యమ స్ఫూర్తి ప్రదాత భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలు గురువారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులుదోసల చంద్రం ఆధ్వర్యంలో భాగ్యరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భాగ్యరెడ్డి ఆశయాలను కొనియాడారు. ఆమె ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేసిన ఘనత భాగ్యరెడ్డి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర, ఏగదండి స్వామి, నర్మాల మాజీ సర్పంచ్ ఏడబోయిన రాజు, మండల అధ్యక్షులు లక్కం బాబు, జిల్లా నాయకులు బార ధనరాజ్, దోసల రామచంద్రం, బంటు శంకర్, దోసల శంకర్, తోడేటి సుదర్శన్, బరిగేల సురేష్, పత్తిరి సతీష్, బరిగెల సోమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాగ్యరెడ్డి వర్మ జయంతి వేడుకలు

*భువనగిరి ,మే 22 (ప్రభాతవార్త*

దళిత వైతాళికుడిగా ప్రసిద్ధి చెందిన భాగ్య రెడ్డి వర్మ జయంతిని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం ఎంతో హర్షణీయం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయులు శ్రీ భాగ్యరెడ్డివర్మ 137వ జయంతి ఉత్సవములు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉ ందనా న్నారు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డివర్మ (మే 22,1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్కర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడని, 19061933 మధ్య హైదరాబాదు సంస్థానంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశారన్నారు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటకమండలి, అహింసా సమాజాలనుస్థాపించిహైదరాబాదు ప్రాంతములో సంఘ సంస్కరణలకై ఎంతో కృషి చేశారు. ఇలాంటి సంఘ సంస్కర్త జయంతి మన తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం హర్షణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వసంత కుమారి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బునాదిగాని కాలువ పనులను పూర్తిచేసి సాగునీరు అందించాలి

*ఆత్మకూరు(ఎం) మే 22 (ప్రభాత వార్త:*

పెండింగ్ లో ఉన్న బునాదిగాని కాలువ పనులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు. గురువారం మండలంలో అంబోజు రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సిపిఐ పార్టీ మండల సమితి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా పనులు జరిగిన పూర్తి స్థాయిలో జరుగక సాగునీరు అందించకపోవడంతో ఈ ప్రాంత రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, బడ్జెట్లో నిధులు కేటాయించిన పనులు ప్రారంభించడం లేదని, వెంటనే పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆయన కోరారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం, మండల పార్టీ నాయకులు యాస బుచ్చిరెడ్డి, జల్లి రాములు, పాశికంటి లక్ష్మి నరసయ్య, చెక్క దయాకర్ రెడ్డి, గుర్రం రాజమణి, సుల్తాన్ పురుషోత్తం, సోలిపురం లింగారెడ్డి, ఎండి నయీమ్, బత్తిని లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీర్నెములల గ్రామాన్ని సందర్శించిన డి.ఎల్.పి.ఓ ప్రతాప్ నాయక్

*రామన్నపేట, మే22 (ప్రభాతవార్త*

మండలం నీర్నెముల గ్రామం లో మంచినీటి ట్యాంకులకు మెట్లు లేక ఇబ్బంది పడుతున్నారని గత నెల 24న జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన క్రమంలో ఈ విషయంపై గ్రామంలో పర్యటించి విచారణ కొరకు డి.ఎల్.పీ.వో ప్రతాప్ నాయక్ గురువారం నీర్నెముల గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న మరి కొన్ని సమస్యలకు ప్రభుత్వం నుండి నిధులు వస్తే తప్ప పరిష్కారం చేయలేమని తెలిపారు. తక్షణమే మంచినీటి ట్యాంకులకు మెట్లు నిర్మించే విధంగా జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు .ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించని యెడల గ్రామంలో నిరాహార దీక్షలు చేసైన సమస్యలను పరిష్కారం కోసం పోరాడుతామని,జిల్లా కలెక్టర్ నిధులనుండైనా తక్షణమే మెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ రాపుల్,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి కాంత్, తాజా మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మాజీ సర్పంచ్ బోయిని ఆనంద్ గ్రామ ప్రజలు బండ జగన్ మోహన్ రెడ్డి,బోయిని మల్లేష్, నాగటి లక్ష్మణ్ ,నేమనంది లింగయ్య ఆవుల కిష్టయ్య, బెల్లం నరసింహా,రామచంద్రం ఆవుల సత్తయ్య,గంగుల విఠల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు

